సంపుటం 12 సంచిక 27 రిజిస్టర్ నం H. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

29 — 1 — 1959 హైదరాబాద్ గురువారం
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.
4 పేజీలు 7 నయా పైసలు

FENNER INDIA
BELTING
CHANDULAL T. PARIKH (P.) LTD.
HIZAMABAD • SECUNDERABAD • WARANGAL
Tele. 113 6388 106

101019

స్వాతంత్ర్య వీరుల సంస్మరణ దినం

హైదరాబాద్, జన 29

జనవరి 30 వ తేదీ ఉదయం 11 గంటలకు భారత స్వాతంత్ర్య సమరములో మరణించిన వీరుల స్మృతి చిహ్నంగా రెండు నిమిషాలు మౌనం వహిస్తారని. నాడుదయం 10-59 గం॥ కు జంటనగరాలలో ఒకనిముషం పాటు సైరన్లు మోతనిస్తుంది. ఆఫీసుల్లోనూ, పాఠశాలల్లోనూ, కర్మాగారాల్లోను యితరచోట్ల, ఆసమయంలోపున్న ప్రజలు ఎక్కడివారక్కడ నిలిచి మౌనప్రార్థన జరపాలి. రోడ్డుపై రాకపోకలుకూడా నిలుపు చేయబడుతవి. తిరిగి 11-02 గం॥ కు సైరన్లు నిమిషంపాటు మ్రోగుతవి. సైరన్లు కాగ జంట నగరాల్లో అన్నిచోట్ల పాఠశాలలుకూడా మూతబడుతారు.

ఇతర రాష్ట్రాలు కొనేధాన్యంకూడ ప్రభుత్వంద్వారానే కొనాలి

తృతీయ ప్రణాళికలో హైదరాబాద్ ప్రాజెక్టు

జూన్‌నాటికి ప్రాథమికసర్వేపూర్తి, బహుశా సిద్ధేశ్వరం ప్రాజెక్టురద్దు: ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జన 28

నాగార్జునసాగర్ డాంకు సమీపాన 50 మైళ్ళ దూరంలో శ్రీశైలంవద్ద కృష్ణా నదిమీద 30 కోట్ల ఖర్చుతో జల విద్యున్నిర్మాణ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందనీ పూర్తిగా రాష్ట్ర యాజమాన్యాన నడిచే జల విద్యుత్ ప్రాజెక్టు ఇదే కాగలదనీ యీవేళ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఈ జల విద్యుత్ కేంద్రంనుండి 5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదట.

ఈ ప్రాజెక్టు మూడో ప్రణాళికలో చేర్చబడుతుందని ఇందుకు సంబంధించిన సర్వేవ్యవహారాలన్నీ జూన్‌లోగా పూర్తి కాగలవనీ కేంద్ర జల విద్యుత్కమీషన్‌కు చెందిన డా॥ కె. ఎల్. రావు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు త్వరలో ప్రతిపాదిత ప్రాంతపు ప్రాంతానికి వెళ్ళగలరనీ ముఖ్యమంత్రి నేడు వివరించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి అవసరాలను తీరుస్తున్న మాన్‌ఖండ్ ప్రాజెక్టు, తుంగభద్ర ప్రాజెక్టులు రెండూ రాష్ట్రేతర ప్రదేశాల్లోనే ఉన్నాయి. రాష్ట్రంలోని పారిశ్రామిక తదితర అవసరాలన్నింటినీ తీర్చగలిగినంత విద్యుచ్ఛక్తి సప్లయి కావాలంటే శ్రీశైలం ప్రాజెక్టు ఆవశ్యకత ఉందని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

శ్రీశైలం ప్రాజెక్టు చేపట్టితే సిద్ధేశ్వరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసుకుంటుందని కూడా ముఖ్యమంత్రి నేడు వెల్లడించారు. శ్రీశైలం ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కే కాకుండా మైనర్ ఇరిగేషన్‌కు కూడా ఉపయోగపడగలదనీ దాని సర్వేకై 5 లక్షలు మంజూరైందనీ తెలుపబడింది.

పోచంపాడు, వంకధార

గోదావరినదిపై తలపెట్టబడుతున్న పోచంపాడు ప్రాజెక్టు సర్వే వివరాలన్నీ కూడా త్వరలో పూర్తయి పూర్తి ఇరిగేషన్ ప్రాజెక్టుగా తృతీయ ప్రణాళికలో చేర్చబడుతుందని కూడా ముఖ్యమంత్రి నేడు ఆశాభావం వెల్లడించారు. ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాల సంయుక్తాధ్వర్యాన నిర్మించాల్సిన వంకధార ప్రాజెక్టును గురించి కూడా త్వరలోనే నిర్ణయం గైకొనబడుతుందని ఆయన అన్నారు. కేంద్ర జల విద్యుత్కమీషన్ వారు వంకధార ప్రాజెక్టు స్థలాన్ని నిర్ధారించిన వెంటనే ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు ప్రారంభమౌతాయి.

శ్రీశైలంప్రాజెక్టు నిమిత్తం రెండు ఫీల్డు డివిజన్లు, ఒక హెడ్ క్వార్టర్స్ డివిజన్ ఏర్పాటు చేయబడిందనికూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు

రాష్ట్రంలో ఏర్పాటు చేయబడే నాల్గు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు యంత్రాల దిగుమతికై కేంద్రం 1959-60లో రెండు ఫ్యాక్టరీలకొరకు, 1960-61 లో మరో రెండు ఫ్యాక్టరీలకొరకు విదేశీ మారక ద్రవ్యాన్ని కేటాయించడానికి ఆమోదించిందని నేడు ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ యేడాది ఏరెండు ఫ్యాక్టరీలకు కేంద్రం విదేశీ ద్రవ్యం కేటాయించినదీ ఆయన చెప్పలేదు. నాల్గు ఫ్యాక్టరీలు ఏర్పరచబడే స్థలాలు: చిత్తూరు, చోడవరం, ఆముదాల వలస, పాలకొల్లు

.....

చిన్న తరహా పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

కార్పొరేషన్ అధ్యక్షుడు అష్ఫాక్ హుస్సేన్ వివరణ

న్యూఢిల్లీ, జన 28

దేశంలోని చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వంనుండి గత యేడాదిలోకన్న 1957-58లో ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ అధ్యక్షుడు అష్ఫాక్ హుస్సేన్ కార్పొరేషన్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ గత యేడాది 1.19 లక్షల విలువగల ఆర్డర్లు ప్రభుత్వంనుండివస్తే 1957-58లో 82.15 లక్షల విలువగల ఆర్డర్లు లభించాయని తెలిపారు.

చిన్నతరహా పరిశ్రమలలో పాదరక్షల తయారీ చాల ప్రోత్సాహకరంగా ఉందనీ రష్యాకు 65 వేల జతలు, పోలెండుకు 54 వేల జతలు ఎగుమతి చేయడానికిగాను ఆర్డర్లు ఉన్నాయనీ ఆయన చెప్పారు. చిన్నతరహా పరిశ్రమలకు యంత్రాల సప్లయిలో కూడా అభివృద్ధి సాధించబడిందనీ సమీక్షా సంవత్సరంలో 64.78 లక్షల విలువగల 787 యంత్రాలు సప్లయి చేయబడ్డాయనీ ఆయన అన్నారు.

.....

ఆర్యవైశ్య మహాసభ సారథ్య సంఘం

సికింద్రాబాదు, జన 28

సికింద్రాబాదు ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యాన యీ వారం మొదట్లో జరిగిన సమావేశమున తృతీయ ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభను సికింద్రాబాదు నగరములో జరుపుటకు శాఖాత్మక సంఘం దిగువ సభ్యులతో ఏర్పాటయినది:

అధ్యక్షులు: బచ్చులింగయ్య, ఉపాధ్యక్షులు: బూర్గు ఓంకారం, కోశాధ్యక్షులు: గరిపల్లి నరసిములు, ప్రధాన కార్యదర్శి: గుర్రెట్టి వీరేశం గుప్త, కార్యదర్శులు: గడ్డం లింగయ గుప్త, మరుమాముల లక్ష్మీనారాయణ, ఆమెటి రాజయ, మరి 65 గురు సభ్యులు.

ఆహ్వానసంఘ ప్రథమ సమావేశం ఫిబ్రవరి 15 ఉదయంపూట శ్రీకన్యకా పరమేశ్వరీ దేవాలయ ఆవరణలో జరుగును.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్.
1959 ఫిబ్రవరి 10 వ తేదీ వరకు.
నేడు పిల్లలరోజు
హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల విద్యార్థులు తమ ఉపాధ్యాయులు వెంట వచ్చి ఉచితముగా ప్రదర్శనము చూడవచ్చును.
ఇతరులకు ప్రవేశరుసుము: 25 న. పై. (నేడుమాత్రమే)
ఉద్యానవన ప్రదర్శనము- ఎంట్రీలు పంపుటకు ఆఖరిరోజు 31-1-59

శ్రీశైలం

గుడిసెల్లో జీవించే రాష్ట్ర రాజధాని పౌరులు: వారి పరిస్థితులు

హైదరాబాద్, జన 28

హైదరాబాద్ నగరంలో 12842 గుడిసెలున్నాయి; వీటిలో గుడిసెకు 5-28 మంది చొప్పున మొత్తం 67836 మంది నివసిస్తున్నారు; ఇందు చాలా మంది హరిజనులు. ఈ గుడిసెలలో నివసించేవారి సగటు నెలసరి ఆదాయం రు. 33 21; ముఖ్యంగా రిక్షాలు లాగడం, వీధి అమ్మకాలు వీరి వృత్తి.

ఈ గుడిసెల్లోని వారిలో నిరుద్యోగుల సంఖ్య 10955. వీరిలో 5వ వంతు మాత్రమే పురుషులు

ఈ జనాభాలో నెలసరి ఆదాయం రు. 12.50 కాగా 49 33 శాతం వారికి లోటు బడ్జెటు తప్పదు; 39 97 శాతం వారికి సొంత గుడిసెలున్నాయి. వీరిలో దాదాపు అందరూ చదువురానివారే. సంపాదించేవారు 1485 మందిలో 193 మంది మాత్రమే ట్రేడ్ యూనియన్ సభ్యత్వాన్నికలిగి ఉన్నారు (అధికరుసుములే యీ తక్కువ సంఖ్యకు కారణం).

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్‌వారు జరిపిన సర్వేలో పై విషయాలు బయల్పడ్డాయి.

ప్రభుత్వంచే ధాన్య వ్యాపార నిర్వహణ

సమర్థవంతంగా ఉండడానికై కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సూచనలు

హైదరాబాద్, జనవరి 28

ఎప్పటివలె స్వేచ్ఛగా బియ్యం వ్యాపారం సాగుతూ అంతర్ రాష్ట్ర రవాణాకు అనుమతి ఉన్నట్లయితే ధరలమీద కంట్రోలు ఉంచడం కష్టమై రాష్ట్రప్రభుత్వం ధాన్యం సేకరించి వ్యాపారాన్ని నిర్వహించడం ఎంతమాత్రం కుదరదనీ, అందువల్ల ఇతర రాష్ట్రాలు బియ్యం కొనదలిస్తే ప్రభుత్వం ద్వారానే కొనాలని నిబంధించాలనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి సూచించింది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో యీ విషయాన్ని ప్రకటించారు.

దక్షిణాహారమండలంలో మద్రాస్, మైసూరు రాష్ట్రాలు స్వయం సమృద్ధి కలవే. ఇక బియ్యం కొరత ఉన్న రాష్ట్రం కేరళ ఒక్కటే. ప్రభుత్వం ద్వారానే బియ్యం కొనుగోలు జరగాలన్న ప్రతిపాదనను కేరళ ప్రభుత్వం అంగీకరించిందికూడా అని ముఖ్యమంత్రి తెలిపారు.

నవంబరులో కేరళప్రభుత్వం ఆంధ్రనుండి బియ్యం కొన్నప్పుడు రెండు మణుగుల బస్తాకు 41 రూపాయలు చెల్లించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 9 జిల్లాల్లో కేంద్రప్రభుత్వం కొన్ని రకాల బియ్యానికి విధించిన ధరలను గురించిన అభిప్రాయం అడుగగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆ ధరలు "ఫర్వాలేదు" అన్నారు. ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయన్నారు. అయితే యీధరలను రాష్ట్రంలో సంప్రదించిన విమ్మటనే కేంద్రం స్థిరపరచిందా అన్న ప్రశ్నకాయన రాష్ట్రం అభిప్రాయాలు యీ మధ్య జరిగిన ఆహారమంత్రుల సమావేశంలోనే తెలుపబడి ఉన్నాయనీ అయినా ఎక్కువధరను రాష్ట్రం కోరుతున్నదనీ అన్నారు.

రాష్ట్రప్రభుత్వం 4 లక్షల టన్నుల బియ్యం సేకరణకు అంగీకరించింది. కనీసం అయితే ఇంకొంత ఎక్కువ సేకరణ జరుగవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో మిగులు 9 లక్షల టన్నులు కాదనీ అరులక్షల టన్నులేననీ ముఖ్యమంత్రి చెప్పారు. ఇక రాకపోకల్లో కొంత నష్టానికి లెక్క ఉంచాలి. అంతేకాక రాష్ట్రంలోనే ఉన్నతరుగు ప్రాంతాల అవసరాలనుకూడా దృష్టిలో ఉంచుకోవాలి అని ఆయన అన్నారు.

ఫిబ్రవరిలో ఢిల్లీలో ఆహార మంత్రుల సమావేశం జరిగినప్పుడు ధాన్య సేకరణ ప్రభుత్వంచే వ్యాపార నిర్వహణకు చెందిన వివరాలు చర్చకు రాగలవు.

పారిశ్రామిక రంగంలోమానవతా గుణగ్రహణ

అవసరమనీ లేకుంటే యాజమాన్యం చెబ్బ తినగలదనీ ప్రిన్స్‌ఫిలిప్ హెచ్చరిక

అహ్మదాబాద్, జనవరి 28

"పారిశ్రామిక రంగంకూడా సాధారణ జీవితాంతర్భాగమే, మానవతా గుణాలను లెక్కచేయని పరకపు యాజమాన్యమయినా పరాజయం పొందక తప్పదు. కొనుగోలు దారులకు సరస ధరలలో చక్కని అవసర వస్తువుల్ని అందజేసేందుకు కష్టపడే కార్మికులు సంతృప్తి వహించడం చాలముఖ్యం" అని డ్యూకాఫ్ ఎడింబరో ప్రిన్స్‌ఫిలిప్ అహ్మదాబాదు వస్త్ర పారిశ్రామిక పరిశోధనాసంస్థ ఐదవ మేనేజిమెంటు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

డ్యూకాఫ్ ఎడింబరో యీ ఉదయం ఢిల్లీనుండి విమానంలో అహ్మదాబాదు వచ్చారు. అహ్మదాబాదు మేయర్ శ్రీ చంద్రకాంత్ గాంధి, ఎ-టి-ఐ-ఆర్-ఏ- అడ్మినిస్ట్రేషన్ బోర్డు అధ్యక్షుడు శ్రీ కస్తూర్భాయ్ లాల్ భాయ్, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మానిక్ లాల్ షా ఆయనకు స్వాగతమిచ్చారు.

ఎ-టి-ఐ-ఆర్-ఏ- మేనేజిమెంటు సమావేశం మూడుదినాలు సాగుతుంది

అన్ని శాస్త్రీయ సాంకేతిక వ్యవహారాల వెనుక పరిశ్రమలద్వారా జీవితాల్ని వెళ్ళదీస్తున్న వేలాది కుటుంబాల పరిస్థితులు బాగాఉన్నాయనీ మరువరాదని డ్యూకాఫ్ ఎడింబరో హెచ్చరించారు. ఫ్యాక్టరీలో ఉత్పన్నమయే సమస్యలను మాత్రమే ఆలోచించినంతమాత్రాన చాలదు. ఫ్యాక్టరీలో గడిపేకాలం కాగా జీవితంలో కొంతభాగం మాత్రమే కాబట్టి ఫ్యాక్టరీలోని పారిశ్రామిక వాతావరణంవల్ల సాధారణ జీవితాల్లో ఏర్పడేసమస్యలు పరిస్థితుల్ని కూడా శ్రద్ధగా పరిష్కరించాలనీ పారిశ్రామిక రంగాన్ని జీవితం నుండి వేరుచేయడం అసంభవమనీ ప్రిన్స్‌ఫిలిప్ వివరించారు. చెడు కార్మికులు అంటూ లేరు, చెడు యజమానులే ఉంటారనే వాక్యంలో నిజాన్ని అవగాహన చేసుకోవాలని అందుకు యీ సమావేశం తోడ్పడగలదని ఆశిస్తున్నామనీ ఆయన అన్నారు.

శ్రీ కస్తూరిభాయ్ లాల్‌భాయ్ స్వాగతోపన్యాసం మిచ్చారు. రెండు ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచ ప్రస్తుత పరిస్థితులమధ్య మేనేజిమెంటు సమస్యలు అధికమయ్యాయనీ, పరిశ్రమను రూపొందించడంలో మేనేజిమెంటువారు ఎక్కువ బాధ్యత వహించవలసి వస్తున్నదనీ సమస్యలకు అనువుగా మేనేజిమెంటునుసమర్థవంతంగా ఉంచడం నేటి ప్రధాన సమస్య అనీ ఆయన ప్రస్తావించారు.

మేనేజిమెంటు సమావేశం ప్రారంభోత్సవానంతరం ప్రిన్స్‌ఫిలిప్ ఎ. టి. ఐ. ఆర్. ఏ. ప్రదర్శనాన్ని ప్రారంభించారు స్థానికంగా గల 50 మంది ప్రముఖులతో ఆయన కొంత ఇష్టాగోష్ఠి కూడా జరిపారు.

బొంబాయికిరాక

బొంబాయి, జన 28: డ్యూకాఫ్ ఎడింబరో యీ సాయంత్రం 5 గంటలకు బి. ఓ. ఎ. సి. కామెట్ విమానంలో అహ్మదాబాద్‌నుండి బొంబాయి వచ్చారు. గవర్నర్ శ్రీ ప్రకాశ, ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్, మేయర్ శ్రీ మిరాక్ కర్, పరిషత్ శ్రీ వి. డి. గర్వారే, బొంబాయి ప్రాంత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా ఆయనకు స్వాగతమిచ్చారు. హర్షధ్వానాలు చేస్తున్న ప్రజలతో నిండిన వీధులద్వారా ఆయన రాజభవన్‌కు వెళ్ళారు.

భిన్నవాదులు శాసన సభ్యత్వాలకు రాజీనామా లివ్వాలి

దివి సీమ కాంగ్రెస్ కార్యకర్తల తీర్మానం

అవనిగడ్డ, జన 28

వర్గ విభేదాలతో కాంగ్రెసును విచ్ఛిన్నం చేయాలనే భావంతో కొందరు శాసన సభ్యులు యిటీవల చేసిన నిర్ణయానికి విచారం వెలిబుచ్చుచూ మరొకసారి వారి నిర్ణయాన్ని పునరాలోచన చేసుకోవలసినదిగా కోరుతూ కాంగ్రెసు నుంచి బయటకు వెళ్ళడమే నిర్ణయమైతే కాంగ్రెస్ టిక్కట్టుతో గెల్చిన శాసన సభ్యులు శాసనసభా సభ్యత్వానికిగూడ రాజీనామా చేయవలసిందిగా కోరుతూ దివిసీమ కాంగ్రెస్ కార్యకర్తలు మొన్న లింగారెడ్డిపాలెం గ్రామములో తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సిద్ధినేని వెంకటసుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీలో క్రమశిక్షణకు తగు చర్యలు తీసుకొనకపోవడమే యీవిధమైన సంఘటనలకు కారణమనీ పార్లమెంటు ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో, శాసనసభా ఉప ఎన్నికలలో కాంగ్రెసును ఓడించాలని ప్రయత్నించిన కాంగ్రెసు వాదులపై యెటువంటి చర్యలు తీసుకొనకపోవడమువల్ల వచ్చిన తేలికదనము వలన యిటువంటి విచ్ఛిన్నకర చర్యలకు తావు ఏర్పడిందనీ అన్నారు. వర్గవిభేదాలు పెట్టుకొని మంత్రిపదవులను యివ్వలేదనే కారణంతో మాతృసంస్థకు ద్రోహం తలపెట్టడం సమంజసం కాదన్నారు.

కమ్యూనిస్టులు అరాచకాలను గురించి, సహకార సంఘ నిర్మాణములో కాంగ్రెసువారికి జరుగుతున్న అన్యాయాలనుగురించి, బంజరుభూమి సమస్యలను గురించి విచారించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించుటకు ఉపసంఘం నియమించబడింది.

"జీవిత వైకుంఠపాళి"

లండన్, జన 28

ప్రతి వయోజనుడూ ప్రతి 20సంవత్సరాలకుఒక అరంగుళం చొప్పున కుంచించుకొని పోతాడట. జీవ కణాలకు రుగ్మతల వల్ల నష్టం రాకుండాఉంటే మనిషి వందేండ్లు పూర్తిగా బ్రతికే అవకాశాలు ఇప్పుడే ఉన్నాయనీ మున్ముందు 150 సంవత్సరాలు జీవించేకాలం వస్తుందనీ నిపుణులు భావిస్తున్నారు. మరికొన్ని విశేషాలివి:

పదేళ్ళనుండి వేతనికసమం నిలిచిపోతుందట, 20 సంవత్సరాల వయస్సునుండి శబ్దశ్రవణ శక్తి తగ్గుతుంటుంది, 40 వయస్సులో చక్షస్సారం ప్రారంభమౌతుంది, 50 నుండి జీర్ణవ్యవస్థచల్లిపోతుంది, 70 వ యేట మాడింట రెండువంతుల శక్తి నశిస్తుంది.

ఈ విషయాలను "ఫామిలీ డాక్టర్" అనువైద్య పత్రిక వెల్లడిస్తూ ఒక వ్యాసం ప్రచురించింది.

రాష్ట్రంలో బియ్యం, ధాన్యాల కొనుగోలు

కేంద్ర ప్రభుత్వంచే గరిష్ఠ కంట్రోలు ధరల నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 27

ఆంధ్రప్రదేశ్‌లోని 9 జిల్లాలలో- కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూర్, వరంగల్, నిజామాబాదు, చిత్తూరు, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాలలో- కొన్ని తరగతులకు చెందిన సన్న, ముతక, యితర రకాల బియ్యం, ధాన్యాల అమ్మకాలకు భారత ప్రభుత్వం గరిష్ఠ ధరలను నిర్ణయించింది.

ఇందు నిమిత్తం 1955 వ సంవత్సరపు అత్యవసర వస్తువుల చట్టంలోని మూడవ సెక్షనులోని రెండవ సబ్ సెక్షనుకింద ఆంధ్ర ప్రదేశ్ బియ్యం, ధాన్యం, ధరల కంట్రోలు ఉత్తర్వును జారీచేశారు. ఈఉత్తర్వు 1957 డిసెంబరు 30 వ తేదీన అమలులోకి వచ్చిన ఉత్తర్వునురద్దుచేస్తూ నేటినుండే అమలులోకి వచ్చింది.

పైన పేర్కొన్న జిల్లాలలో నెల్లూరుజిల్లా మినహాగా పన్నరుసుం, ఢిల్లీలోగాలు, సన్నకృష్ణ కాటుకలు, కిచిలిసాంబాలు, బంగారుతీగలు, సన్న రకాల బియ్యానికీ, ధాన్యానికీ, ఆజిల్లాలలో పండే నిర్ణీత ముతకరకం ధాన్యానికీ, బియ్యానికీ యీ ఉత్తర్వు వర్తిస్తుంది.

నెల్లూరు జిల్లాకు సంబంధించినంత వరకు సన్న రకమైన మొలగొలుకులకూ, ముతక రకమైన కేసరి ఎరుపు, తెలుపు రకాలకూ యీ ఉత్తర్వు వర్తిస్తుంది. కంట్రోలు ధరలు సన్న రకం ధాన్యాలకూ మణుగు 11.27 రూ. ల నుంచి 14.29 రూ ల వరకూ, బియ్యానికి మణుగు 17.50 రూ ల నుంచి 22 రూ.ల వరకూ నిర్ణయించారు. ముతక రకాల ధరలు ధాన్యానికి మణుగు 9.78 రూ. ల నుంచి 10 77 రూ ల వరకూ, బియ్యానికి మణుగు 15.50 రూ.ల నుంచి 17 రూ. ల వరకూ నిర్ణయించారు. ఇతర రకాల ధాన్యం మణుగు 10 11 రూ. ల చొప్పునా, బియ్యం మణుగు 16 రూ.ల చొప్పునా నిర్ణయించారు-

సగటునాణ్యం, నిర్ణీతప్రమాణాలు గలిగి కొత్తపంటతోనహా 2 మణుగుల ధాన్యానికి పైనిర్ణీత ధరలు నిర్ణయించారు. విడిధాన్యం గరిష్ఠధరలు నిర్ణీత ధరలకంటె మణుగుకు 0.50 రూ.లు తక్కువ. సగటు నాణ్యానికి తగ్గిన బియ్యం, ధాన్యాల గరిష్ఠ ధరలు యీ ఉత్తర్వులో సందర్భాన్నిబట్టి సూచించినమినహాయింపులను నిర్ణీత ధరలలో తగ్గించి నిర్ణయిస్తారు.

విభేదాల పరిష్కారానికైతేనే చర్చలు

రష్యా-అమెరికా చర్చల ప్రయోజనాన్ని గూర్చి విలేఖరుల గోష్ఠిలో ఐక్ ప్రస్తావన

వాషింగ్టన్, జన 28

రష్యా-అమెరికా విభేదాలను పరిష్కరించడానికి ప్రయోజనకరంగా తయారయ్యే పక్షంలోనే రష్యాతో ఏ చర్చలు జరిపినా లాభం ఉంటుందని నేడు ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ అన్నాడు.

తూర్పు బెర్లిన్‌ను తూర్పు జర్మనీ ఆధీనం చేయడానికి తాము పెట్టుకున్న గడువులోగా చర్చలు ప్రారంభమైతే ఆ గడువును పొడిగించే అవకాశాన్ని సోవియటు ఉప ప్రధాని మికోయాన్ ప్రస్తావించిన విషయమై ఐసెన్ హోవర్ పై విధంగా అన్నాడు. అయితే అలాంటి చర్చలు లాభిస్తాయనుకుంటున్నారా అని అడుగగా ఆయన విభేదాల పరిష్కారానికే అని ఉద్దేశించబడితే లాభించగలవన్నాడు. ఎదురయ్యే రాజకీయ సమస్యలన్నింటిని విశాల పరిధిలో పరిష్కరించుకోవాలనే అమెరికా ఎప్పుడూకోరుతుందని ఐసెన్ హోవర్ అన్నాడు.

రష్యాప్రధాని నికిటాక్రుశ్చేవ్ తమ దేశంలో అంతర్గోళ బాలిస్టిక్ మిసైల్స్ నిర్మాణంలో వేగవంతంగా కృషి సాగుతున్నదని ప్రకటించిన విషయమై వేసిన ప్రశ్నకు ఐక్ అవాలిస్తూ రష్యా ప్రకటనకు నూటికి నూరుపాళ్ళు విలువ ఇవ్వడానికి అమెరికాలో వాతావరణం లేదన్నాడు; అమెరికా కూడా అంతర్గోళ బాలిస్టికు మిసైల్స్ నిర్మాణంలో ముందంజ వేస్తున్నదని కూడా ఆతడన్నాడు. అమెరికా యీ రంగంలో నిర్దిష్టంగా క్షమేపీ అభివృద్ధికరమైన పరిశోధనలను సాధించిందని ఆతడన్నాడు.

రష్యా-చైనా స్నేహం

చిరకాలం నిరంతరాయంగా సాగిపోతుందని చౌ ఎన్ లై

మాస్కో, జన 28

రష్యా, చైనాల మధ్య స్నేహ సౌహార్దాలు చిరకాలం నిరంతరాయంగా సాగిపోగలవని యీవేళ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసులో ప్రసంగిస్తూచైనా ప్రధాని చౌ ఎన్ లై అన్నాడు- రష్యా చైనాల సమైక్యతను చెడగొట్టడానికి అమెరికా సామ్రాజ్యవాదులు, యుగోస్లావ్ తిరోగమనవాదులు ఎంత ప్రయత్నించినా లాభంఉండదనికూడా చౌఎన్ లై ప్రకటించాడు-

రష్యా యీనాడు అతి ప్రధాన స్థాయికి వచ్చిందనీ యావత్ప్రపంచ ప్రజలూ తమ భవిష్యత్తును రష్యాలో కనుగొనగల్గుతున్నారనీ చౌ ఎన్ లై పేర్కొన్నాడు-

చౌఎన్ లై ప్రసంగించి వేదిక దిగిన తర్వాత రష్యాప్రధాని నికితాక్రుశ్చేవ్ ఆతనిని కౌగిలించుకున్నాడు.

21 వ పార్టీ కాంగ్రెసు రెండో రోజు సమావేశంలో తిరిగి కొత్తగా పార్టీ వ్యతిరేకవర్గంమీద కాలాలు మిరియాలు నూరడం వినిపించింది. 20 వ కాంగ్రెసు నిర్ణయాలను అమలు పరచడానికి ఆటంకాలు కల్పించబడిన తరుణంగా పార్టీ వ్యతిరేక వర్గాల్ని బయల్పరచి తీవ్రచర్యలు గైకొనడం జరిగిందని యుక్రేన్ పార్టీ నాయకుడు నికొలాయ్ పోడ్గొర్నీ అన్నాడు. 1956 లో జరిగిన 20 వ పార్టీ కాంగ్రెసులోనే స్టాలిన్ ఆరాధనకు వ్యతిరేకంగా కృశ్చేవ్ ధ్వజమెత్తాడు.

నేటి చర్చలు రహస్యంగా సాగాయి.

.....

క్రికెట్ ఆట ప్రత్యక్ష సమీక్ష

హైదరాబాద్, జనవరి 28

వెస్టిండీస్ (11), హైదరాబాద్ (11) జట్ల మధ్య ఫతేమైదాన్‌లో యీనెల 30, 31 ఫిబ్రవరి 1 తేదీలలో జరిగే క్రికెట్ పోటీ ప్రత్యక్ష సమీక్ష ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రము నుండి దిగువసమయాలలో ప్రసారమౌతుంది:

జనవరి 30: 10-30 నుండి 12-30, 2 నుండి 2-20 [మాత్రమే], 2-20 నుండి 5-15; జనవరి 31: 10-30నుండి 12-30, 2నుండి 2-20 [మాత్రమే] 3 నుండి 5-15; ఫిబ్రవరి 1: 10-30 నుండి 12-30, 2 నుండి 2-20 [మాత్రమే], 3 నుండి 5-15.

1966 నాటికి దేశంలో 120 లక్షల కిలోవాట్లు విద్యుదుత్పాదన

కేంద్రమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ ప్రకటన

కలకత్తా, జనవరి 28

దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తి 1963నాటికి 120లక్షల కిలోవాట్లవైపుకి పెరుగగలదని నేడు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ ప్రకటించారు.

ఇండియన్ ఎలక్ట్రికల్ మాన్యుఫాక్చరింగ్ అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ హాథీ దేశంలో అనేకచోట్ల విద్యుచ్ఛక్తికొరతను గురించి ప్రభుత్వం గమనించిందనీ ఈ కొరతకు ముఖ్యకారణం పరిశ్రమల అభివృద్ధి, యాంత్రిక పద్ధతులను ఎక్కువగా అమలు పరచడం అనీ తెలిపారు. త్వరలోనే యీ కొరత తీగలదని ఆయన ప్రస్తావించారు.

....—

ట్రక్కు బోల్తాపడి ఆర్గురి మరణం

పళాన్‌కోట, జన 28

సోమవారంనాడు ఇక్కడికి 28 మైళ్ళ దూరానగల ఒక గ్రామం సమీపాన ఒక లోయలోకి పడిపోయిన ట్రక్కులో ప్రయాణంచేస్తున్న ఆర్గురు సైనికులు చనిపోయారు ఈ ప్రమాదంలో మరో 9 మంది గాయపడ్డారు.

... —

భిన్నవాదుల కొత్తపార్టీ

శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్ హర్షం

హైదరాబాద్, జన 28

కాంగ్రెసులోని భిన్నవాదులవర్గ నిర్ణయాన్ని హర్షిస్తూ నేడు రాష్ట్ర పోషకస్థ పార్టీ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్ ఒక ప్రకటన చేశారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
నేడు (29-1-59) రాత్రి 9 గంటలకు ఎక్జిబిషన్ థియేటర్‌లో
బుర్రకథ పితామహ శ్రీ నాగ్ అండ్ పార్టీచే
బొబ్బిలియుద్ధం బుర్రకథ
టికెట్లు: రు. 1, 50 న. పై, 25 న. పై మాత్రమే.

ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమల మధ్య వ్యత్యాసం

ఉండరాదని శ్రీనందా ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 26

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలోని పారిశ్రామిక కార్మికుల మధ్య ఎట్టి వ్యత్యాసం వుండరాదన్న దే మొదటి నుంచీతన అభిప్రాయమనీ, ఆ విషయాన్ని తాము పార్లమెంటులోకూడ వ్యక్తపరిచామనీ కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రభుత్వ రంగంలోని కంపెనీలు, కార్పొరేషనుల పారిశ్రామిక సంబంధాలను చర్చించడానికి ఏర్పాటైన సమావేశాన్ని గతవారంలో ప్రారంభిస్తూ పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులూ, కార్మిక సంస్థల ప్రతినిధులు సుమారు 100 మంది ఈ సమావేశానికి హాజరైనారు- కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ, పశ్చిమ బెంగాలు కార్మిక మంత్రి కూడ యీ సమావేశానికి వచ్చారు.

ప్రభుత్వ రంగంలోనూ, ప్రయివేటు రంగంలోనూ శ్రమికుడు ఆవేదిన బలవంతం వల్ల సిద్ధించేదికాదనీ కార్యతలను అర్థంచేసుకోడం ద్వారా స్వతహాగా అది లభించాలనీ శ్రీ నందా తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

దేశ ఆర్థిక పురోభివృద్ధి కృషితో సంబంధం వున్నవారికి సోషలిస్టు పద్ధతి అతి ముఖ్యమనీ, ప్రభుత్వ రంగాన్ని దానితో పోల్చడం సరికాదనీ, ప్రభుత్వ రంగం వున్నంత మాత్రాన అందులో సోషలిజం వుండాలని లేదనీ శ్రీ నందా చెప్పారు. ప్రభుత్వ రంగం సత్వరంగా అభివృద్ధి చెందాలనీ అయితే అది ప్రభుత్వ రంగం వ్యవహారణా అది సాధించే ఫలితాలపై ఆధారపడి వుంటుందని కూడ శ్రీ నందా అన్నారు.

ప్రభుత్వ సంస్థలతో సంబంధం వున్నవారు దేశంలో సోషలిస్టు సాంఘిక వ్యవస్థా నిర్మాణానికి జరుగుతున్న మహత్తర కృషిలో భాగస్వాములనీ, యంత్రాలు, నిబంధనలకంటె అట్టి వైఖరి అత్యవసరమనీ శ్రీ నందా వివరించారు. సక్రమ మైన వైఖరి, ఉత్సాహం వుంటే నిబంధనలు,చట్టాలు లేకుండానే సత్వరాభివృద్ధిని సాధించవచ్చని ఆయన చెప్పారు.

ప్రభుత్వ సంస్థల విషయంలో ఈ ప్రత్యేక సమావేశం అవసరమేమిటన్న ప్రశ్నకు సమాధానం చెపుతూ, భారత కార్మికమహాసభ చేసిన కొన్ని నిర్ణయాలు ప్రభుత్వ రంగంలోని కొన్ని సంస్థలకు నేరుగా వర్తించడం లేదనీ, దానికి కారణం వాటికి ఆ మహాసభలో ప్రాతినిధ్యం లేకపోవడమేనని, వాటిని ఆ సంస్థలకు వర్తింప చేయడానికి ఈ సమావేశం అవసరమైందనీ, ఈనాటి సమావేశములో ప్రాతినిధ్యం లేని ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో మరొక సమావేశం ఏర్పాటు చేస్తారని కూడా ఆయన చెల్లడించారు.

ఇంజన్లు, బోగీల నిర్మాణంలో స్వయం సమృద్ధత

న్యూఢిల్లీ, జనవరి 28

స్టీంఇంజన్లు, బోగీలు, వాగన్ల విషయంలో భారతదేశం ప్రస్తుతంస్వయం సమృద్ధంగా ఉందని అధికార రీత్యా తెలియవచ్చింది.

ప్రస్తుతం దేశంలో ఏడాదికి 268 ఇంజన్లు, 1550 బోగీలు, 25 వేల వరకు వాగన్లు తయారుకాగలవు మనదేశంలోనే ఎలక్ట్రిక్ ఇంజన్లు డీజెల్ ఇంజన్ల తయారీ విషయం రైల్వేబోర్డు ఆలోచిస్తున్నది.

అవిటివారి పరిశ్రమ

ఏటా 5 లక్షల డాలర్ల వ్యాపారంచేసే సంస్థ

ఫ్రాంకోయిస్ పార్క్ (ఇలినాయ్), జనవరి 28

ఒక పక్షవాతపురోగి కేవలం అవిటి వాళ్ళను పెట్టుకొని సాలుకు 5 లక్షల డాలర్ల విలువగల వ్యాపారం సాగిస్తున్నాడని "ఇబోనీ" అనే ఒక నీగ్రో పత్రిక వ్రాసింది. ఆ పక్షవాతపురోగి పేరు డ్వైట్ గల్బాయిల్ ఆయన పాతప్లెటీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ప్రెసిడెంటుగా ఉండి ఎలక్ట్రికల్ భాగాలుచేసే ఈ కంపెనీని తనచక్రాల కుర్చీలో కూర్చునే నిర్వహిస్తుంటారు.

స్టాపిల్ షాల్

రు. 6 మాత్రమే

మీకు వచ్చిన రంగులో '100×60' స్టాపిల్ షాల్ సరు. 6/- కుపొందండి: పోస్టేజి, ప్యాకింగ్ రు. 1-00 అదనము రెండు షాల్స్ పొందేవారికి పోస్టేజి ఉచితం.

SHARMA SHAWL STORE
79, G. B. Road (1) DELHI

విళంబి సం॥ పుష్య శుక్ల॥ పంచమి
సం॥ 5060 ఉత్తర 8-1
పార్థివ తి 8-47
వ॥ 8-59 నుం॥ 5-30 వరకు
(శాలివాహన శకము: 9-11-1880)
1959 జనవరి 29 గురువారము

సామ్యయోగం

"సామ్య యోగము మనిషి మనిషికి మధ్యభేదమును కల్పించును; మీదు మిక్కిలి మానవుని ఆత్మకును, ఇతర జీవకోటిఆత్మకును మధ్యకూడ తాత్వికమైన అంతరమును కల్పించుటకు అంగీకరించదు. కాని మానవుని ఆత్మలో నున్న వికాసము ఇతర ప్రాణుల ఆత్మలో నుండదను విషయమునుమాత్రము అది అంగీకరించును."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 29

గురువారము

మితసంతాన ఉద్యమము

దేశములో మితసంతాన ఉద్యమ ఆవశ్యకత పూర్తిగా గుర్తించబడినది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలలో బాధ్యత గలవారు యీ విషయమై ప్రబోధించుచున్నారు. కుటుంబ నియంత్రణ సంఘాలు స్థాపితమై కొంత కృషి గావించుచున్నవి. ఈ కృషి దేశమంతటను వ్యాపించవలసిన అవసరము ఎంతయోకలదు. కేవలము పత్రికలలో ప్రసంగాలు ప్రకటితమగుటవలన, ప్రయోజనము కలుగజాలదు. ఈ ప్రచారము ఎవరి కొరకు ఉద్దేశింప బడినదో, వారికి ఇందువలన లాభము కలుగునట్లు చూడవలసి యున్నది.

రెండుమూడు రోజుల క్రింద కుటుంబనియంత్రణ ఉద్యమప్రచారవారము మన రాష్ట్రములో విజయవంతముగా ముగిసినది. ఈ వారములో సభలుజరిగి, ప్రసంగాలు చేయబడినవి. ఈ ప్రసంగాలలో కుటుంబ నియంత్రణము చేయవలసిన అక్కరను గూర్చి నొక్కి వక్కాణింప బడినది. మన దేశములో ప్రతి సంవత్సరము జనాభా పెరుగుచున్నది. ఈ పెరుగుదల చాలవేగముగాజరుగుచున్నది. మన అధిక ఆహారోత్పత్తికృషి యీ వేగమునుఅందుకొనుటలేదు. సత్వర భవిష్యత్తులో ప్రస్తుతనిష్పత్తిప్రకారముజనాభా పెరిగినచో, తదనుగుణముగా దేశ సంపద పెరుగ గలదని చెప్పుటకు యెటువంటి ఆధారము కూడ లేదు. కావున మితసంతానమును గూర్చి ప్రత్యేక శ్రద్ధ వహించవలసి యున్నది.

సంతానము అధికమైనందు వలన, శిశుపోషణగూడ సక్రమముగా జరుగుటలేదు. బాల బాలికల చదువును గూర్చి, శిక్షణను గూర్చి తగిన సౌకర్యాలు కల్పించుట సాధ్యముకాకపోవుచున్నది. అతిసంతానముచేత తల్లుల ఆరోగ్యము కూడ చెడిపోవుచున్నది. ఈ విధముగా అతి సంతానము వలన, అనేక క్లిష్ట సమస్యలు ఉత్పన్నమగుచున్నవి. కావున ప్రతికుటుంబము సంతానము పరిమితము గావించుకొనుటను గూర్చి శ్రద్ధవహించవలసి యుండును. ఈ విషయమై జరుగుచున్న ప్రచారము కేవలము సిమెంటు రోడ్లమట్టుకు, పట్టణ ప్రాంతాలమట్టుకు పరిమితము కాకూడదు. మితసంతాన ఆవశ్యకతనుగూర్చి ప్రచారము, ప్రబోధము మరియు నిజాంనము గ్రామీణ ప్రాంతాలలో నివసించుచున్న ప్రజలకు అందవలసి యుండును. పల్లెపట్టులలో సంతానము పరిమితము చేయుట మంచిదికాదను ఒక విశ్వాసము ప్రబలియున్న వృత్తాంతములు కనుపించుచున్నవి. ఈ విశ్వాసమును తొలగించి, యీ విషయమై తగిన విజ్ఞానము వారికి అందజేయవలసియుండును. కుటుంబ నియంత్రణ ఉద్యమకార్యకర్తలు యీ సంగతినిగుర్తించవలసి యుండును.

సంతానమును నిరోధించు పద్ధతుల విషయమై అభిప్రాయ భేదాలుకలవు. పరికరాలద్వారా ఆధునికపద్ధతులద్వారా, సంతానమును నిరోధించుట సమంజసముకాదని కొందరి అభిప్రాయమై యున్నది. స్వయముగా గాంధీజి యీ విషయమై, పలుమారు తమ అభిప్రాయాలను ప్రకటించి,బ్రహ్మచర్యముఅవలంబించవలెనని ప్రబోధించి యున్నారు. హైద్రాబాదు నగరములో జరిగిన కుటుంబనియంత్రణ వారోత్సవముల సందర్భమునప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు తమ ఉపన్యాసములో గాంధీజి అభిప్రాయాలను బలపరచియున్నారు. పద్ధతుల విషయమై, విధానాలవిషయమై అభిప్రాయభేదాలున్నప్పటికిని, సంతానమును పరిమితముచేయు ఆవశ్యకతను గూర్చి అందరును అంగీకరించుచున్నారు. ఎవరికి, యే పద్ధతులు సాధ్యమో వారు ఆపద్ధతులను అనుసరించవచ్చును. దేశముయొక్క సౌభాగ్యమును కాంక్షించి సంతానమును పరిమితముచేయు ఉద్యమమును ప్రోత్సహించి, అమలు చేయవలసిన అవసరముకలదు.

టాక్సీ డ్రయివర్ల కోర్కెలు

ముఖ్యమంత్రి, హోంమంత్రుల వద్దకు రాయబారం

హైద్రాబాదు, జన 28

కొన్నికొన్ని ప్రాంతాలకు టాక్సీలను నడుపరాదన్న నిబంధనలను తొలగించాలని కోరుతూ నేడు టాక్సీ డ్రయివర్ల ప్రతినిధివర్గం ఒకటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కోరుతూ తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ రిజిస్టరయిన టాక్సీగానీ మొత్తం తెలంగాణ అంతటా నడుపరాదే అవకాశం కల్పించాలని తెలిపారు- ప్రయివేటు కార్లు అనేకం టాక్సీలుగా నడుపబడుతున్నాయని వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు-

ఈ ప్రతినిధివర్గం హోంమంత్రి శ్రీ శి- వి- రంగారెడ్డిని కూడా కలిశారు-

రెండువందలమంది టాక్సీ డ్రయివర్లు ఉదయం ఊరేగింపుగా సెక్రటేరియట్‌కువెళ్ళి మంత్రులను కలిసి తమకష్టాలు తెలుపుకున్నారు-

పశ్చిమబెంగాల్ అసెంబ్లీకికాంగ్రెస్ గెల్పు

కలకత్తా, జనవరి 27

పశ్చిమ బెంగాల్ శాసనసభకు జర్మన్ నియోజకవర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో డాక్టర్ రంజిత్‌కుమార్ ఘోష్ చౌధరి [కాంగ్రెస్] గెలిచారు- ఈతనితో పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి మరో ముగ్గురు ఓడిపోయారు.

సోవియట్ ప్రజలకు పన్నుల నుండి విముక్తి

త్వరలోనే లభిస్తుందని నికిటా కృశ్చేవ్ ఉపన్యాసం

మాస్కో, జన 26

క్రెమ్లిన్ భవనంలో నిన్న ప్రారంభమైన 21వ రష్యన్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ప్రసంగిస్తూ రష్యాప్రధాని రష్యా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శియగు నికిటా కృశ్చేవ్ శీతల యుద్ధం సమసిపోవాలనీ యుద్ధం అనివార్యంకాదని యీ పాటికి నుస్పష్టం చేయబడిందనీ అన్నాడు.

కృశ్చేవ్ రెండు గంటలు మాట్లాడాడు. దాదాపు 2 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

"సామ్రాజ్యవాద దురాక్రమణదారులకు తగిన జవాబు ఇవ్వగలశక్తులనేకం యీ నాడున్నాయనీ సామ్రాజ్యవాదులు యుద్ధానికే తలపడితే ఈ శక్తులన్నీకలిసి నిర్జించగలవనీ కృశ్చేవ్ తన ప్రసంగంలో పేర్కొన్నాడు.

జర్మనీ సమస్య క్రమ పరిష్కారం వల్ల ప్రపంచశాంతి భద్రతలకెంతో తోడ్పాటు కాగలదని కృశ్చేవ్ అన్నాడు. జర్మన్ సమస్యకు శాంతి సంధి యే శ్రేష్ఠ పరిష్కారమని కూడా ఆతడు తెలిపాడు. పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా రూపొందించాలి. దాని వ్యవహారాల్లో ఎవ్వరూ కల్పించుకోరని గ్యారంటీ ఐక్యరాజ్యసమితి ఇవ్వాలి అని కృశ్చేవ్ కోరాడు.

లెనిన్ దినోత్సవం తర్వాత తిరిగి నిన్నటే కాంగ్రెసు సభలకు పాశ్చాత్య దేశాల విలేఖరులను రానిచ్చారు.

సోవియట్ సప్తవర్ష ప్రణాళిక ఈ యేడాదినుండి ప్రారంభమౌతున్నదనీ మరి కొన్నేండ్లలో సోవియట్ పౌరులకు పన్నులనుండి విముక్తి లభిస్తుందనీ తన ప్రసంగంలో కృశ్చేవ్ పేర్కొనాడు- ప్రపంచంలో ఎక్కడా లేనంత తక్కువ పనిగంటలతో పనిదినం పనివారంకూడా సోవియట్ కార్మికులకు త్వరలోనే లభ్యంకాగలదని ప్రతి కుటుంబానికీ ఒక ఇల్లు ఉంటుందనీ ఆదనపు ఆదాయం ఉత్పన్నమైన కొనుగోలు సరుకులు అందుబాటుకు వస్తాయనీకూడా కృశ్చేవ్ అన్నాడు-

ఆహారోత్పత్తికి చెందిన విషయాన్ని కూడా ఆతడు ప్రకటించి "కామ్రేడ్స్ మంచి ఆకలికూడా ఇకపై మీకు లభించగలదు" అని ఛలోక్తిగా పలికాడు.

కృశ్చేవ్ పారిశ్రామిక విజయాల్ని వివరిస్తూ ఉండగా మధ్యలో క్రెమ్లిన్ భవనం వాకాయవాలద్వారా కొత్త సూర్యరశ్మిలోనికి ప్రవేశించింది. వెంటనే కృశ్చేవ్ "ప్రకృతికూడామన ప్రణాళిక ను అభిమానిస్తున్నది చూశారా" అన్నాడు.

21వ పార్టీ కాంగ్రెసులో కృశ్చేవ్ ప్రసంగంపై అరబ్ వర్గాలవారు వ్యాఖ్యానిస్తూ మధ్యప్రాచ్యం వ్యవహారాల్లో రష్యా విధానం ఏమీ మారలేదని ఐక్యఅరబ్ అధ్యక్షుడు నాసర్ ప్రక్కనే ఇరాక్ ప్రధాని కాశిం అరబ్ నాయకత్వ స్థానంఇస్తూ మాట్లాడడంపట్ల కొంతశ్రద్ధ చూపబడుతున్నదని అన్నారు.

పశ్చిమ జర్మనీ వర్గాలవారుకూడా బెర్లిన్ వ్యవహారంలో రష్యా విధానం మారలేదనే వ్యాఖ్యానించారు.

శీతల యుద్ధం కరుగుతున్న వ్యవహారం

ఇంకా రష్యాపై డల్లెస్ అవిశ్వాసం

వాషింగ్టన్, జన 28

శీతల యుద్ధాన్ని నిలిపివేయాలని హృదయ పూర్వకంగా రష్యా కోరుతున్నదని విశ్వసించడానికి అనువైన ఉపపత్తియేమీ తనకు కనిపించలేదని అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ పేర్కొన్నాడు-

జర్మనీ పునరేకీకరణ సమస్యను పరిష్కరించి డల్లెస్ స్వేచ్ఛాపూరితమైన ఎన్నికల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గమేదైనా సూచించవలసినదిగా రష్యా యే, కాన్ ఫెడరేషన్‌ను సూచించే రష్యా ప్రతిపాదనను తప్ప మిగిలిన ఏ సూచనవైనా అమెరికా వినగలదనీ అన్నాడు.

స్వేచ్ఛాయుతమైన ఎన్నికలద్వారా జర్మనీ పునరేకీకరణపై 1955 శిఖరాగ్ర సమావేశంలో ఎంతో చర్చ అనంతరం రష్యా ఒప్పుకున్నదనీ ఇప్పుడు మరో మాటన చెయ్యాలనుకుంటే అది రష్యా దేయాలేగాని పశ్చిమ రాజ్యాలు చేయవక్కరలేదనీ డల్లెస్ తెలిపాడు.

రష్యాలో ప్రజలకు ఇతోధిక స్వేచ్ఛను ప్రసాదిస్తూ ఒక పరిణామం సాగుతున్నదనీ శీతల యుద్ధం కరిగిపోతున్నదీ లేనిదీ ముఖ్యంగా స్థిరపరుపదగిన వ్యక్తి తనకన్న కృశ్చేవ్ అనీ డల్లెస్ ప్రస్తావించాడు.

నిక్సన్ నిరాశ

న్యూయార్క్, జన 26

రష్యా వలెనే అమెరికాకూడా శీతలయుద్ధ వాతావరణం కరిగిపోవాలనే కోరుకుంటున్నదిగాని సోవియట్ ప్రచారపు పడగండ్ల వర్షంతో అది సాధ్యపడేట్లులేదని తోస్తున్నదని అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డు నిక్సన్ ఇక్కడొక విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ అన్నాడు. గడ్డకట్టిన పరిస్థితి కరగకపోతే ఏ అణ్వస్త్రమో వచ్చి ప్రేల్చి కరగగొట్టే వరకు గడ్డకట్టుకొని పేరుకుపోయి ఉంటామేమో అనికూడా నిక్సన్ అన్నాడు. ఏ అంతర్జాతీయ సమస్యపట్లనైనా రష్యా ప్రతిపాదనలు శీతల యుద్ధ వాతావరణాన్ని గట్టిపరుస్తున్నాయేగాని కరిగించడంలేదని నిక్సన్ భావించాడు.

రిచర్డు నిక్సన్ సోవియట్ నాయకుల తెలివి తేటలను ఉక్కువంటి సురుధ అభిప్రాయాలను తమ విశ్వాసాలపట్లగల మూర్ఖపు పట్టుదలను వారి శీలాన్ని గురించికూడా ప్రస్తావించి కొన్ని గుణాలను అభినందించాడు.

కామన్వెల్తు ఆవశ్యకతను దృఢపరచిన సౌహార్దం

పౌరసన్మాన సభలో ఫిన్స్‌ఫిలిప్ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 28

వ్యక్తిగతంగా ప్రతిక్రియ, ప్రతి పురుషుడూ ప్రపంచములో అభ్యున్నతిని పొందడానికి అనువుగా వివిధ దేశాలు స్వేచ్ఛగా సమాన భాగస్వామ్యాన్ని వెదపుతూ కృషిచేయడానికి కామన్వెల్తు ఆవశ్యకమేనన్న తన విశ్వాసాన్ని తన భారతదేశ పర్యటన బలపరిచిందని డ్యూక్ ఆఫ్ ఎడింబరో ఫిన్స్‌ఫిలిప్ నిన్న ఢిల్లీ పౌరసన్మాన సభలో పేర్కొన్నారు. భారత ప్రజలు తనకిచ్చిన హార్దిక స్వాగతం వారి స్నేహ సౌశీల్యాలకు కామన్వెల్తుదృఢత్వానికి తార్కాణమని ఫిలిప్ రాకుమారుడు సన్మానసభకానికి ఆహ్వానిస్తూ అన్నారు. భారతీయుల స్వాగతం సమత చూపడంవంటిది కాదనీ స్నేహ ప్రతిపాదకమేనని ఆయన తెలిపారు.

ఢిల్లీ కౌన్సిల్ ఎదురుగాగల ఆజాద్ పార్కులో నిన్నసాయింత్రం యీ స్వాగత సభ జరిగింది. ప్రధాని నెహ్రూ కొందరు కేంద్రమంత్రులు, మున్సిపల్ కౌన్సిలర్లు, రాయబార ప్రముఖులు మున్నగు వెయ్యిమంది హాజరయ్యారు. పాతఢిల్లీ పీఠుల ద్వారా ఫిలిప్ రాకుమారుడు ప్రధాని నెహ్రూతో ప్రయాణం చేస్తుంటే వీధుల కిరువక్కల అశేషజనం నిలిచి హర్షధ్వానాలుచేశారు.

కాంగ్రెస్ కాంగ్రెసుపార్టీ వాయకుడు శ్రీ లాలాశ్యాంనాథ్ సన్మానపత్రాన్ని సమర్పించారు-

శాంతియుతంగా బ్రిటిష్ వారు భారతదేశానికి అధికారాన్ని అప్పగించి వెళ్ళడం, ఇందుకు మౌంట్ బాటెన్ కావించిన కృషి, తద్వారా ఏర్పడిన స్నేహసౌశీల్య వాతావరణం భారత రిపబ్లిక్ కామన్వెల్తులో ఉండిపోవడానికే నిర్ణయించుకోడంవల్ల దృఢపడడం ఇత్యాది అంశాలన్నీ సన్మానపత్రంలో పేర్కొనబడ్డాయి.

ప్రధానినెహ్రూ కూడా ప్రసంగించారు.

అహ్మదాబాద్‌కు ప్రయాణం

డ్యూకాఫ్ ఎడింబరో యీ ఉదయం 9-45 లకు 7 రోజుల పర్యటన ముగించుకొని ఢిల్లీనుండి అహ్మదాబాద్ వెళ్ళారు. విమానాశ్రయంలో ప్రధానినెహ్రూ, ఇందిరాగాంధీ, ఢిల్లీ మేయర్ అసఫలీ, రక్షణమంత్రి శ్రీ మీనన్, బ్రిటిష్ హైకమిషనర్ మాల్కం మాక్డొనాల్డ్ తదితర ప్రముఖులు వీడ్కోలిచ్చారు. ఢిల్లీ వాతావరణం ఎంతో శీతలంగా ఉన్నప్పటికీ చినుకులు పడుతున్నప్పటికీ ఎండరోజున్నా ప్రిన్స్ ఫిలిప్ వీడ్కోలు సందర్భములో పాల్గొన్నారు-

ఈతలో శిక్షణ తరగతులు

హైద్రాబాద్, జన 28

ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఫిబ్రవరి 12వ తేదీనుండి ఫతేమైదాన్ వద్దగల అసోసియేషన్ స్విమ్మింగ్ పూల్‌లో వేసవి ఈత తరగతుల్ని నిర్వహిస్తుంది.

ఈ సంవత్సరం శ్రీమతి పద్మానా, శ్రీమతి వీడెన్‌ల నిర్వహణలో స్త్రీలకు ప్రత్యేక సౌకర్యాలుంటాయి.

ఐదు సంవత్సరాల వయస్సున్న పిల్లలకుకూడ ఈతలో శిక్షణ యివ్వబడుతుంది.

సంగీత శాస్త్ర ప్రాశస్త్యం

శ్రీపోలవరపు రామచంద్రరావు ప్రసంగం

హైద్రాబాద్, జన 28

విజ్ఞానదీపిక ఆర్య వ్యాన విద్యా నగర గ్రంథాలయంలో తృతీయ సాంస్కృతికోపన్యాసం ఏర్పాటు చేయబడింది.

సంగీత శాస్త్రముపై జరిగిన యీ గోష్ఠికిస్థానిక సముఖులు సంగీతశాస్త్రవేత్తలుఅయిన శ్రీ పుల్చా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు స్వాగతం చెప్పారు

విజయవాడ ప్రముఖ న్యాయవాదులు ఆంధ్రదేశంలో ప్రముఖ వేణువు విద్వాంసులు శ్రీ పోలవరపు రామచంద్రరావు, సంగీత శాస్త్రముపై సోదాహరణంగా ఉపన్యసించారు.

సంగీతము చాల కష్టమైనది, రాగములు 8494 - సంగీతము ప్రాచీనమైంది. సప్తమస్వరం అలగ్రాంథరు కాలంవాడయిన పైథాగరస్ మన దేశానికివచ్చి తెలుసుకున్నాడు. శ్రీ కృష్ణరాయల, రామయామాత్యుని సంగీత ప్రాశస్త్యానికి మెచ్చి ఆతనికి గొప్పపదవి నిచ్చాడు. సంగీతం ధ్వని విశేషం. ఆత్మబలంకావాలి. మోక్షసాధన పురుషార్థ ప్రదాయిని అల్లసానిపెద్దన "రహస్యపుట్ట" అను పద్యములో సంగీం ప్రాశస్త్యము తెలిపాడు. నాదం విశ్వావృతం అందులోనే స్థితిఉంది. ప్రాణం అగ్ని వీణ సంయోగమే నాదం-నాదం సంగీతానికి జీవం స్వరమార్గులో మననం ధ్యానంవల్ల అభివృద్ధి ఉంటుంది. కావ్యాలలోని వృత్తాలు కాళలబద్ధమయినవి, జాతానికి పదిప్రాణాలు, వర్ణాలు నవరసాలవంటివి. ప్రాచీన శాస్త్రబద్ధమయిన లక్షణాలు ఇప్పుడు అమలులోలేవు. కొందరు పెద్దలు కూడా అంటున్నారు. అది యథార్థం కాదు.

పల్లవిగురించి చెబుతూ దీనికిసాధన తగినబలం ఆలోచనతో కూడిన పాండిత్యం కావాలని యిందులో గణిత శాస్త్రం ఉందని అన్నారు.

సంగీతశాస్త్రంమీద సంగీతపోషణ విషయంలో దేవదాయ ధర్మాదాయాధికారుల శ్రద్ధతీసుకోవాలని సంగీతాన్ని పరిశీలే పోషించాలని శ్రీ రామచంద్రరావుగారు విజ్ఞప్తి చేశారు.

జపాను కిళిబుదులలో మేధావుల చేత విద్యార్థుల కు శిక్షణ యివ్వబడుతుదని వాళ్ళు ఉపాధ్యాయులను మించుతారని పాజపాన్ కాలంలో ప్రతియింటా సంగీతం వెలసి ఉండేదని అన్నారు.

అధ్యక్షులు శ్రీ పుల్చా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు: సంగీతం సమస్తశాస్త్రాలలో తెప్పలిది అదని నాదం ప్రధానం అని ఆలంకారాలేనికవిత్వం చిత్తంతువు వంటిదని సాహిత్యానికి సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని అంటూ నేటివిజ్ఞానం ఊహాకల్పితం అని విమర్శించారు.

తర్వాత శ్రీ జి. యస్. శాస్త్రి వందనసమర్పణలో కార్యక్రమం ముగిసింది.

చెంపదెబ్బతిన్న పిల్లవాడు, ఎక్సయిజు మంత్రి నేడు

పాట్నా, జన 28

పూర్ణియా జిల్లాలో ఒకపల్లె పాఠశాలందు పికెటింగ్ చేసిన ఒకపేద 18 సంవత్సరాల పిల్లవాడిని- 28 సంవత్సరాల శిక్షణ జరిగిన సంఘటన ఇది- ఒక పోలీసు చెంపమీద కొట్టి అవతలకు గెంటివేశాడు.

ఆ దెబ్బతిన్న పిల్లవాడే యీనాడు బిహార్ రాష్ట్రంలో ఎక్సయిజు మంత్రి శ్రీ భోలా పాస్వన్ నేడు బిహార్ ఎక్సయిజ్ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాస్వన్ ఆ విషయం తెలియజేశారు. పోలీసు ఆనాడు తనను గెంటివేస్తూ "నీ భవిష్యత్తు నంతా పాడుచేసే యీ పికెటింగు గొడవలకురాకు" అని సలహా ఇచ్చాడనీ కాని తానా సలహాను పాటించలేదనీ శ్రీ పాస్వన్ అన్నారు.

శ్రీ రామస్వామి భార్యకూడా ప్రాయోపవేశం

హైద్రాబాద్, జన 28

లోకసభ కాంగ్రెసు సభ్యుడు శ్రీ పులిరామస్వామి ప్రాయోపవేశం ప్రారంభించి నేటికి 10వ రోజు- ఇటీవలి మున్సిపల్ ఉపఎన్నిక సందర్భంగా తనపైన తనకుటుంబంపైన జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శ్రీ పులిరామస్వామి ప్రాయోపవేశం చేస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే.

నేడు శ్రీ పులిరామస్వామి భార్యకూడా ప్రాయోపవేశం ప్రారంభించింది. వీరిరువురూ రాష్ట్రపతిరోడ్‌లో శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఉంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రింటర్స్ అసోసియేషన్

హైదరాబాద్, జనవరి 28

ఆంధ్రప్రదేశ్ ప్రింటర్స్ అసోసియేషన్ 6వ వార్షిక సమావేశం 25వ తేదీన నారాయణగూడాలోని శాస్త్రాలయంలో శ్రీ ఎ పి వాగన్ అధ్యక్షతన జరిగింది-

చీరోటి వీరన్న అండ్ సన్స్ (సికింద్రాబాద్) యజమాని శ్రీ చీరోటి వెంకయ్య మృతిపట్ల సంతాప తీర్మానం శాంతించబడింది.

నూతన కార్యవర్గం యీ దిగువ వారితో ఏర్పడింది.

అధ్యక్షుడు: ఎస్. కృష్ణారావు(సిటిజన్ ప్రెస్), ఉపాధ్యక్షుడు: కె. శంకరయ్య (ప్రీమియర్ ప్రెస్), ప్రధాన కార్యదర్శి: పి మునీంద్రజీ (కమర్షియల్ ప్రింటింగ్ ప్రెస్), సంయుక్త కార్యదర్శులు: ఎస్. బి జేసా పౌల్ (శివాజీ ప్రెస్), రాంరెడ్డి (కిషన్ ప్రెస్) కోశాధ్యక్షుడు: జి. నారాయణరావు (లక్ష్మీ ఆర్టు ప్రెస్) మరో 8 మంది కార్యవర్గ సభ్యులు.

సిటో, నాటోలతో లింకుకు తాపత్రయం

బగ్దాదు కూటమి రాజ్యాల మంత్రిమండలి సమావేశంలో చర్చలు

కరాచీ, జనవరి 28

కరాచీలో సాగుతున్న బగ్దాద్ కూటమి రాజ్యాల మంత్రిమండలి సమావేశంలో జరిగిన చర్చల పర్యవసానంగా బగ్దాద్‌కూటమికి ఆగ్నేయాశియా సంధి సమాఖ్య (సీటో)మధ్య ఆర్థిక సైనిక రంగాల్లో సన్నిహిత సహకార సహయోగాలకై కృషి జరపాలని అభిప్రాయం వెల్లడింపబడినట్లు తెలుస్తున్నది అలాగే బగ్దాద్ కూటమికి నాటోకు మధ్యకూడా లింకును గురించి ఆలోచనలు సాగుతున్నాయట

బగ్దాద్ కూటమి వ్యవహారంలో ఇరాక్ దృక్పథాన్నిగూర్చి ప్రత్యేకించి తెల్పవక్కరలేదనీ ఇరాక్ కూటమిలో చేర్లోకపోయినా బగ్దాద్ కూటమి పేరు మార్పు నక్కరలేదనీ కూటమి కార్యాలయం అంకారాలో ఉంచాలనీ కూడా నిర్ణయించబడింది.

జులైలో ఇరాక్‌లో విప్లవం ఏర్పడిన నాటినుండి కూటమి వ్యవహారాలపట్ల ఇరాక్ శ్రద్ధతీసుకోడం లేదు- యిప్పటి సమావేశానికి హాజరుకాలేదు కూడా- అయినా ఇరాక్‌కూటమిపట్ల తన అభిప్రాయాన్ని మార్చుకోవచ్చునన్న ఆశతో ఆ సమస్యపై ప్రస్తుతం నిర్ణయం గయికొనకుండావదిలివేయాలని నిన్నటిచర్చల్లో బగ్దాద్ కూటమి రాజ్యాల మంత్రులు తెల్పుకున్నారు. బగ్దాద్‌లోని కూటమి కార్యాలయాన్ని సీలువేసి డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొన్న ఇరాక్‌ను కూటమినుండి తొలగించాలని ముస్లిం సత్యరాజ్యాల ప్రతినిధులుకోరగా టర్కిక పట్టాల్సిందిగా అమెరికా, బ్రిటన్ ప్రతినిధులు సలహాలిచ్చారు. కూటమినుండి వైదొలగాలంటే ఆరువేల నోటీసు ఇవ్వాలనీ ఇరాకు అలాంటి నోటీసు ఇవ్వనందున ఇంకా కూటమిలో ఉండాలనే తలపోస్తున్న దేమోననీ బ్రిటన్, అమెరికా ప్రతినిధులు అన్నారు.

దాదాపు నిన్నటి చర్చలతోనే కూటమి రాజ్యాల సమావేశం ముగిసింది. నేడు ప్రకటన వెల్వడుతుంది-

సినిమాథియేటరుకూలి 4గురిమృతి

ఇస్తాంబుల్, జన 26

ఇక్కడ ఒక సినిమా భవనంకూలినందువల్ల అందులోగల ప్రేక్షకులలో నలుగురు మరణించారు. తొమ్మిది మందికి గాయాలు తగిలాయి. ఇంకా చాలా మంది శిథిలాలలో చిక్కుకొని పోయారని తెలుస్తున్నది.

కేరళలో శాంతి ఆవశ్యకత

డా॥ రామకృష్ణరావు రిపబ్లిక్ దిన సందేశం

త్రివేంద్రం, జన 27

ఇతోధికశాంతి వైభవోన్నతులతో కేరళ రాష్ట్రంలోని వివిధ కార్యక్రమాలు నిర్వహించబడగల వాతావరణాన్ని తయారు చేయవలసిందిగా కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణ

పాక్ ప్రభుత్వంచే కమిషను ఏర్పాటు

భూసంస్కరణల అమలుకు

కరాచి, జన 28

గత శనివారం ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ ప్రకటించిన భూసంస్కరణల స్కీము అమలుకై పాకిస్తాన్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పరచినది. ఈ సంస్కరణల కార్యక్రమం 1959 అక్టోబర్ మొదటి తేదీనాటికి పూర్తిచేయబడవలసి ఉన్నది.

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అక్తర్ హుసేన్ ఈ కమిషన్‌కు నాయకత్వం వహించగలరట.

ఫైర్ స్టోను టైరు కంపెనీ వివాదం

సుప్రీంకోర్టుకు అపీల్ కుఅనుమతి

న్యూఢిల్లీ, జన 28

ఫైర్‌స్టోన్ టైర్ మరియు రబ్బరు కంపెనీ కార్మికులకు 1957 సంవత్సరపు బోనస్ క్రింద ఐదునెలల వాయిదా వేతనాన్ని ఇవ్వాలని ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుపై అపీల్ చేసుకొనడానికి సుప్రీంకోర్టు అనుమతిచ్చినది. కార్మికులు ఆరునెలలకు మారుగా ఆరునెలల వేతనం బోనస్‌గా దొరకాలని వాదిస్తున్నారు. వీరికి గూడా అపీల్ చేసుకొనుటకు అనుమతివ్వబడినది.

ఒరిస్సా శాసనసభకు గణతంత్ర పరిషత్ అభ్యర్థి గెలుపు

పారంగపూర్, జన 27

గణతంత్ర పరిషత్ అభ్యర్థి ఎ ఆర్. ఖాన్ ఒరిస్సా శాసనసభకు ఇక్కడి నుండి జరిగిన ఉపఎన్నికలో గెలిచారు. ఈయనతోపోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి రవిసింగ్ మఝి 8784 ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

అందమైన దుస్తులు

1. నైలాన్ జరీ చీరెలు. 2. షార్క్‌స్కిన్స్.
3. బ్రోకేడ్స్. 4. పర్టింగులు.

మిల్లువద్ద లభించు సరసమైన ధరలకే అమ్మబడును.

పన్నాలాల్ సిల్క్ మిల్స్

ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి-10.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనపు తూర్పుగేటు యెదుటగల మా స్టాల్‌ను జ్ఞాపకముంచుకోండి.

అధునాతనమైనవి. పెద్దమొత్తములో వివిధరకములుగలవు.

నిరాశచెందక త్వరపడి కొనండి

(SABA)

జర్నలిజం దినోత్సవం

జనవరి 29 వ తేదీన ఏర్పాటు

హైదరాబాద్, జన 27

ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖవారు జనవరి 29వ తేదీ మధ్యాహ్నం 3-30 గంటలకు ఆర్ట్స్ కళాశాల భవనంలోని జర్నలిజం శాఖ భవనంలో జర్నలిజం దినోత్సవం జరుపుకొంటున్నారు. న్యూయార్క్ పత్రికా రచయిత డా॥ లోలెస్లా వీర్జిబియాస్కి ప్రధాన అతిథిగా ఉంటారు

వార్తాపత్రికల ప్రదర్శనం ప్రారంభోత్సవం, తేనీటి విందు, శ్రీ ఎస్ వి-కృష్ణమూర్తి పరిచయం, విద్యార్థి ప్రతినిధి శ్రీ కె ఆర్. కె. ప్రసాద్ నివేదిక, ప్రధాన అతిథి ప్రసంగం, వినోద ప్రదర్శనలు కార్యక్రమంలో ఉంటాయి

29 వ తేదీ మధ్యాహ్నం 12-35 గంటలకు ఆర్ట్సు కళాశాలలోని 77 వ గదిలో బిరోపా సమస్యలపై డా॥ లొలెస్లా వీర్జిబియాస్కి ప్రసంగిస్తారు. జనవరి 28 వ తేదీ బుధవారంసాయంత్రము 6 గంటలకు పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించి నిజాం కళాశాల సాలార్జంగ్ హాలులో ఆయన ప్రసంగిస్తారు.

నల్లగొండలోజిల్లా సమాచార కేంద్రం

మంత్రి శ్రీ వి. బసవరాజుచే ప్రారంభోత్సవం

నల్లగొండ, జన 27

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బసవరాజు యిక్కడజిల్లా సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ పంచవర్ష ప్రణాళిక తదితర పథకాల అమలులో జరిగే అభివృద్ధిని సూచిస్తూ పుస్తకాలను ప్రచురించాలన్నారు.

ఆ సమాచార కేంద్రంలో దేశపటాలు, ఫొటోలు తదితర చిత్రాలు ప్రదర్శించబడినవి.

పబ్లిక్ గార్డెన్సులో 'రాణి' స్వేచ్ఛా విహారం

హైదరాబాద్, జనవరి 27

పబ్లిక్ గార్డెన్సులోని "రాణి" అనే పసుగుగున్న చిన్నగొలుసులుతీసినప్పుడు పారిపోయి రెండున్నర గంటలపాటు తోట అంతా స్వేచ్ఛగా తిరిగింది. దానిని తిరిగి కట్టివేయడానికి మావటివాడు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి.

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె వి. నర్సింగరావు కృషిపై మ్రాదాసు ప్రభుత్వం యిక్కడి పిల్లలకు "రాణి"ని బహుకరించడం పాఠశాలకు విదితమే.

మామూలుగా నీళ్ళు త్రాగించడానికి "రాణి"ని తీసుకొనిరాగా నిన్న పబ్లిక్ దినోత్సవ సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌కు వచ్చిన జనసమూహాన్ని చూసి బెదిరిపోయి నాంపల్లి స్టేషన్ వద్దనున్న గేటువరకూ వెళ్ళింది. తరువాత ఒక భవనంలో ప్రవేశించగా మావటివాడు ద్వారాన్ని బంధించాడు.

కరాచీలో భారత హైకమిషన్ విందు

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ హాజరు

కరాచీ, జన 26

కరాచీలోని భారత హైకమిషన్ కార్యాలయంలో హైకమిషనర్ శ్రీ రాజేశ్వరదయాల్ ఇచ్చిన పబ్లిక్ దినోత్సవం విందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ హాజరయ్యాడు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మన్సూర్ ఖాదిర్, ఆర్థిక మంత్రి ఎం బోయల్, వ్యాయమంత్రి మహ్మద్ ఇబ్రాహిం కూడా హాజరయ్యారు.

అయూబ్‌ఖాన్ అతిథులతో ముచ్చటిస్తూ పావుగంటసేపు గడిపాడు.

ఇండియా హైకమిషనర్ ఏర్పాటు చేసిన విందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు హాజరు కావడం ఇదే ప్రథమం. విందులో రాష్ట్రపతి డా॥ ప్రసాద్ సందేశాన్ని శ్రీ రాజేశ్వరదయాల్ చదివారు.

శ్రీ దయాల్ ఉదయంనుండి యీ ఉత్సవం ఏర్పాట్లలో ఉన్నందున బాగ్దాద్ కూటమి మంత్రుల సమావేశానికి హాజరు కాలేకపోయారు.

మాజీఆర్థికశాస్త్రాచార్యునిమృతి

హైదరాబాద్, జనవరి 27

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ ఇల్యాస్ బార్ని ఉత్తరప్రదేశులోని బులాంద్‌షహర్‌లో దివంగతులయినారు—

శ్రీనార్ల, శ్రీనాగయ్య గార్లకు అభినందనలు

తెనాలిలో స్వాగత సభలు

తెనాలి జన 28

తెనాలి పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ 15 వ వార్షికోత్సవము ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకటామయ్య (ఎం.ఎల్ ఏ) అధ్యక్షతన 25 వ తేదిన జరిగినది. ఆంధ్రప్రభ సంపాదకులు, రాజ్యసభ సభ్యులగు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున శ్రీ నార్ల వెంకటేశ్వరరావుకు సన్మాన పత్రము ఇవ్వబడినవి. ప్రసూనచలన చిత్ర ప్రదర్శకులు శ్రీ చిత్తూరు నాగయ్యగారు కూడ ఈ సభలో పుపన్యసించారు. శ్రీ నార్ల తమ పుపన్యాసములో నేను పుస్తకాల ప్రపంచంలో కలం, కాగితములతో పొద్దుపుచ్చుకొనుచున్న వాడ నని పత్రికా రచయితగా ఏదైన ఒక విషయము నిర్దుష్టముగా వ్రాసినప్పటికి ఇరుపక్షీయులు దూషించుట సర్వసామాన్యముగా ప్రతికల వారికి అనుభవమేనని అన్నారు.

ముఖ్యముగా ప్రజాస్వామ్యము ద్వారా సోషలిజం సంపాదించాలనీ సాంఘిక, ఆర్థిక, రాజకీయాలకు జాతీయకరణ కావాలనీ పంచవర్ష ప్రణాళికను విమర్శించే విధానము సాగుతున్నది. అయి నా ఈ నాటి ప్రపంచానికి ఏదైన కొత్తపద్ధతి మన దేశమే చూపాల్సి ఉంది అని శ్రీ నార్ల అన్నారు. మనదేశము ఆర్థికముగా వెనుకబడియున్న దేశముగాన ప్రజలు, ప్రభుత్వాదికి పన్నులు సక్రమముగా చెల్లించి తోడ్పడవలెననీ, పంచవర్ష ప్రణాళిక ప్రజలకు సంబంధించినది. కాలువలుత్రవ్వుట,స్కూల్సు అనుపత్రులు కట్టుటకు తోడ్పడే కార్యక్రమములో కేవలము ప్రభుత్వముపై ఆధారపడక, మనకు వీలైనంతవరకు తోడ్పడవలెననీ ప్రిటన్, ఫ్రాన్స్‌కంటె జర్మనీ చాల అభివృద్ధి చెందినదనీ పది సంవత్సరముల క్రితం, శాసనము చేయబడినది ఇదేనా అనే విభ్రాంతి కలిగిస్తుందనీ ఆయన చెప్పారు. తరువాత శ్రీ నాగయ్య మాట్లాడుచు, నేను వ్యాపారస్థుడను కాను. వారికష్టాలు వాకు తెలియవు నేను కూడా పన్ను చెల్లించుచున్నాను. అధికారులు పెట్టుఅవస్థలు వాకు తెలుసు గాని నేనేమి చేయగలను. నేను (ఎం.ఎల్.ఏ)ను కాను, రాజకీయ నాయకుడను కాను. కష్టాలు ప్రభుత్వానికి నాయకులకు విన్నవించి సహాయము పొందడమే గత్యంతరం అన్నారు. తరువాత పందిరి శాంతాబాయమ్మనంద్యాల వర్తక సంఘ అధ్యక్షులు, శ్రీ వసువులసుబ్బారావుకిన్నెర పత్రిక సంపాదకులు, శ్రీ పి మల్లిఖార్జునరావు గుంటూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య మాట్లాడారు.

శ్రీ మామిడి కోటేశ్వరరావు (క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ కార్యదర్శి) నివేదిక చదివారు.

ఆంధ్రప్రభ పత్రిక ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, ప్రఖ్యాత చలన చిత్ర కళాకారుడు శ్రీ చిత్తూరు నాగయ్యగార్ల గౌరవార్థము ది 25-1-59 న సాయంత్రము తెనాలిపైన్ క్లబ్ ఆధ్వర్యమున మునిసిపల్ గర్లస్ హైస్కూలు ఆవరణలో తేనీటి విందు జరుపబడింది. అనంతరము జరిగిన సభకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ప్రస్తుతము పత్రికా విలేఖరులకు సంభవించినసాధక బాధకాలను వివరించుచు దినపత్రికలు ఎక్కువగా ప్రభుత్వము, రాజకీయ పార్టీలకొరకు ప్రచారము చేయుచున్నవనీ నెమ్మదిగా ఎత్తేదాలుగల పరిస్థితులను తొలగించుచున్నవనీ శ్రీ గోపాలకృష్ణమూర్తిఅన్నారు. పత్రికా విలేఖరుల కోరికలపట్ల జర్నలిస్టు వేజ్‌బోర్డుగాని, ప్రభుత్వముగాని శ్రద్ధచూపుటలేదని ఆయన విమర్శించారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలుపుతూ పత్రికా రచనకు పెగినంత కాగితము సరఫరా లేనందున కొన్ని నియమాలు వున్నందున పత్రికా రచయితల వృత్తి చాల కష్టముగా యున్నదనీ వార్తలవల్ల వచ్చే ఆదాయము కంటే ప్రకటనలద్వారా ఎక్కువ ఆదాయము వచ్చుచున్నదని చెప్పారు. ఇటీవల వారు ఇతర దేశాలలో పర్యటించిన అనుభవమును పురస్కరించుకొని ఆ చుట వార్తా పత్రికలు ప విధముగా నడుపబడుచున్నది విశదపరచారు. తదుపరి శ్రీ చిత్తూరు నాగయ్యకూడ మాట్లాడిన పిదప, ప్రెస్ క్లబ్ కార్యదర్శి శ్రీ ఎస్. మాధవరావు వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

పట్టణ యువజన కాంగ్రెసు సంఘం

తెనాలి పట్టణ యువజన కాంగ్రెసు సంఘ కార్యవర్గం యీ దిగువ వారితో ఏర్పాటైంది: ప్రధాన కార్యదర్శి: కన్నెగంటి శివరామయ్య, కార్యదర్శులు: ఎ-వి- రాఘవరావు, పువ్వాల వెంకటేశ్వరరావు, సత్యులు: నరహరి కోనేటి రాజు, కొమ్మూరి వెంకటేశ్వరరావు, పువ్వాల ఈశ్వరరావు, పిల్లి రాజారావు. మాదేటి నరసింహారావు, బిట్ర తిరుమలరావు, డి-యస్-వి-జి-కె-వి- ప్రసాద్, తెనాలి జార్జి, కొండముదికాలేలు, కెట్టి సాంబశివరావు, (కల్చరల్ ఆర్గనైజర్.)

కవిరాజు త్రిపురనేనిరామస్వామి వర్ధంతి

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి 16వ వర్ధంతి ఉత్సవం అయిదారోజులు నగర్‌లో శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన 24 వ తేదీనజరుపబడినది. ఈసందర్భములో కవిరాజు చిత్రపటమును 40అడుగులఎత్తుగల తెనాలి పట్టణముముఖ్య వీధుల గుండా ఊరేగించారు. ఆంధ్రదేశంలో సాంఘిక విప్లవమును చేయవలసినదిగా ప్రారంభమైన కృషిగా కీర్తిశేషులు కందుకూరు వీరేశలింగం పంతులు, రామస్వామి చౌదరిగార్లతో గమ్యస్థానం చేరుకున్నదనీ ప్రతి సంవత్సరము యీలాంటి ఉత్సవములు జరుపుకొనుటవల్ల ప్రజలలోనున్న మూఢనిద్రాంతములు పోగొట్టుకొనుట కవకాశముగలదనీ శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారు అన్నారు.

తదుపరి మద్రాసు శాసనసభ ప్రతిపక్ష సభ్యులు డి-ఎం-కె- పార్టీ అధ్యక్షులగు శ్రీ సి-యన్- అణ్ణాదొరై మాట్లాడుతూ కవిరాజు కుల, మత, భేదములకు వ్యతిరేకముగా విప్లవము సాగించిన మహావీరుడనీ కవిరాజు అభిప్రాయములతో ఏకీభవించువారిలో కావాలనీ ప్రస్తుత పరిస్థితులలో ముఖ్యముగా అనిద్రాంతములు మనం శ్రద్ధతో ఆలోచించవలయుననీ పేర్కొన్నారు. శ్రీ కొండవీటి వెంకట కవి, శ్రీ ఎన్- వీరాచారి, కవిరాజునంధ ముకొరకు సాహిత్యము కొరకు చేసిన సేవను రచనలను కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రొగ్రెసివ్ యూనియన్‌ల తరపున శ్రీ అణ్ణాదొరైకు స్వాగత పత్రము సమర్పింపబడినవి. ముఖ్యకార్యకర్తయైన శ్రీ కన్నెగంటి జగ్గయ్య చేతి కర్రను శ్రీ అణ్ణాదొరైకు బహూకరించిరి. శ్రీ కె-యస్-ఆర్-కృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది. రాత్రి నృత్య ప్రదర్శనలు జరుపబడినవి.

తెనాలి-రేపల్లెగుడ్సు సర్వీసు

సదరన్ రైల్వే జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి

[స్వ వి]

తెనాలి, జన 28

సదరన్ రైల్వే జనరల్ మేనేజర్ తెనాలివచ్చిన సందర్భములోపట్టణములోని వ్యాపారస్తులు కలుసుకొని వారికివున్న అసౌకర్యములను వివరించిరి. గుంటూరు జిల్లామిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె రోశయ్య తెనాలినుండి రేపల్లెకు వారమునకు మూడు పర్యాయములు మాత్రమే గూడ్సుబండి నడుచుచున్నదనియు ఈ రూటులో 31 మిల్లులున్నవనియు వాటి ధాన్యపు బస్తాలు వేమూరు, భట్టిప్రోలులలో నిల్వవుండువనియు గాన తెనాలినుండి రేపల్లెకు ప్రతిరోజు ఒకగూడ్సు నడుచునట్లు చేయవలయుననియు విన్నవించిరి కనీసము జనవరి నుండి జూన్ వరకయినా ఆప్రకారము చేయవలసినదిగా కోరిరి. జనరల్ మేనేజరు వీరుచెప్పినది సావకాశంగా విని ఆ ప్రకారము నడిపించుటకు యేర్పాటు చేయించెదనని చెప్పిరి.

రైలుకిందపడి నల్గురిమృతి

పాట్నా, జన 28

హజారాకు వెళుతున్న ఒకరైలు కిందపడి ముగ్గురు స్త్రీలు, ఒకబాలిక గతరాత్రి చనిపోయారు. అబాడా స్టేషన్ వద్ద రైళ్ళేలైను దాటుతుండగా యీ ప్రమాదం జరిగింది.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ: 740 కిలోసైకిళ్ళు

శుక్రవారం, జనవరి 30

ఉ॥ 6-30 వైష్ణవ జనతో (కి), 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా. 7-15 కె వి. వారాయణస్వామి (ఎ-కి), 7-40 గాంధీచర్చ భజన్ (విజయవాడనుండి కిలే), 8-00 అం-వా, 8-30 గ్రామ పంచాయతీ పరిపాలన రూపకము, 9-00 త్యాగరాజ ఉత్సవము (తిరువైయారునుండి కిలే) 10-30 క్రికెట్ పోటీ ప్రత్యక్షవ్యాఖ్య 12-30 స్త్రీ సంసార్ (హిందీ), 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 "సర్వోదయ దివస్" విశేష కార్యక్రమము (హిందీ) సంసార్ కాసర్వశ్రేష్ఠ సాహిత్ 'బాపూ' ప్రసంగము బాపూజీకి వాణి [కి] 1-50 తె-వా, 2-00 సర్వోదయగీతం [ఎ-కి], 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె 5-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీచర్చ [ఉర్దూ] 7-30 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారు నుండికిలే]. 8-30 ఢిల్లీనుండి కిలే, 9-50 విరామ సంగీతము [కి], 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారు నుండి కిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 9-00 హైదరాబాద్ ఎ వలె

30.88 మీ (9720 కిలోసైకిళ్ళు)

మ॥ 10-30 హైదరాబాద్ ఎ వలె. 12-30 వీణ, వయొలిన్ : నిలయ విద్యాంసుడు, 1-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-00 క్రికెట్ పోటీ ప్రత్యక్షవ్యాఖ్య. 3-15 విరామ సంగీతము [కి], 3-30 క్రికెట్ పోటీ వ్యాఖ్య, 5-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసైకిళ్ళు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము స్త్రీల కార్యక్రమము నీలాటిరేవు-సర్వోదయ సూక్తులు సమాజములో సర్వోదయము చర్చ.గాంధీజీమాట్లు. పద్యపఠనము సత్యదీక్ష-జానపదగీతం ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగులరాట్నం పిల్లల కార్యక్రమము ఐదు చక్రాల బండి పంచశీలపై రూపకము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సత్యాగ్రహ రూపకము [విజయవాడనుండి కిలే], 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 కె-వి- వారాయణస్వామి [ఎ-కి] (హైదరాబాద్ నుండి కిలే), 7-40 గాంధీచర్చ గాంధీజీ జీవితగాథలు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 తిరువైయారు త్యాగరాజ ఉత్సవం [తిరువైయారు నుండి కిలే], 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గ్రామపంచాయతీ రూపకము, 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 గాంధీజీ పార్థివ సభా వన్యాసములనుండి [కి], 1-50 తె-వా 2-00 ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

3-30 తిరువైయారు త్యాగరాజ ఉత్సవము [తిరువైయారునుండికిలే], [illegible] సూచన, ప్రసార సమాప్తి.

[illegible] ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, స్త్రీల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం 7-30 త్యాగరాజ ఉత్సవము [తిరువైయారు నుండి కిలే], 8-30 ఢిల్లీనుండి కిలే, 9-50 విరామ సంగీతం, 9-0[illegible] 9-15 సత్యాగ్రహి రూపకము [illegible] మూర్తి రామరావు. 9-3[illegible] త్యాగరాజ ఉత్సవము (తిరువైయారు నుండి కిలే), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

పసందైన 12 వ వారం

జయంతీవారి

పెళ్ళినాటి ప్రమాణాలు

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి.

దీపక్ మహల్ - హైదరాబాద్.

రంజిత్ & అశోక్

రాయ్‌చూర్. నిజామాబాద్.

రేపటి నుండి: రీగల్- ఖైరతాబాద్.

(Cima) నవయుగ రిలీజ్.

వేడే చూడండి!

అశ్వరాజ్ వారి

★ వినాయక చవితి ★

తా॥ ఎన్. టి. రామారావు, జమున, గుమ్మడి, కృష్ణకుమారి,

చిత్రా - సికింద్రాబాద్.

ఆటలు: 6-0 మరియు 9-30 గం॥

(Cima) పూర్ణా విడుదల.

నేడు సా॥ 6-15 నుండి గొప్ప విడుదల

అవతారపురుషుడైన శ్రీకృష్ణుని అద్భుతమైన లీలలు చూచి ఆనందించండి:

శ్రీ మురళీ కృష్ణా ఫిలిమ్స్ * శ్రీకృష్ణ లీలలు * [తెలుగు]

తా॥ నళినీజయవంత్, రాజ్‌కుమార్, ప్రేమ్‌అదీప్, ఎస్. ఎన్. త్రిపాఠి, లలితాపావర్.

ఒకే వ్యాయము:

సాగర్ హైద్రాబాద్. & అలంకార్ సికింద్రాబాద్.

మరియు హనుమాన్- మహబూబ్‌నగర్.

(Trupix) విజయ విడుదల

8 వ సంయుక్త వారము



కాంతమ్మ: ఏనాటికైనా మీరూ మీరు ఒకటే నేనేగా వరాయిదాన్ని!
పాపారావు: ఏమన్నావ్! అమాటేఅనాల్దంట. ఇంకాఅమాటఅన్నావా?
కాంతమ్మ: సిఱంగా కాల్చేస్తారా?
పాపారావు: లేకపోతే తమాషాగా కాలుస్తారా? ఊ-అను
కాంతమ్మ: మనం మనం ఒకటే! వరాయివాళ్ళెవరూ లేరు
పాపారావు: అమ్మకు దణ్ణంపెట్టు.
కాంతమ్మ: అత్తయ్యా! "నా తప్పులు క్షమించు"

కడుపుబ్బ నవ్వుపుట్టించు వినోదాత్మకమైన చిత్రం.

రమణారెడ్డి

"అబ్బా! అబ్బా! ఆడపిల్లకు వాళ్ళే మళ్ళీ పెళ్ళి చేస్తూంటే మగపిల్లవాడు వీడికేవా ఈ నీతులు, నిష్ఠలు! ఇది మనలోమాట- ఇవాపోతే, నేవస్తా."

అన్నపూర్ణా వారి

కీలవతి విచిత్రగాథ చూడాలంటే

మాంగల్యబిక్షం

మహిళలకు మహోజ్వల సందేశమిచ్చేమహత్తర చిత్రం

ప్యాలెస్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్. రామా వరంగల్.

నేడు సా॥ 3 ఆటలు: 6-0 మరియు 9-30 గం॥ (నవయుగ రిలీజ్) (Trupix)

సాటిలేని శ్రేష్ఠతకు, అద్భుతమైన పనితనమునకు, రెండు దివ్యమైన

నేషనల్ ఎక్కో

బ్యాటరీ మోడలులు!

ఇదిగో, మీరు రేడియో ప్రసారములను దివ్యముగా విని ఆనందించుటకు చక్కగా పనిచేసే, అత్యంత శ్రేష్ఠమైన రెండు నేషనల్-ఎక్కో మోడలులు! అవి 'మాన్‌సూనైజ్' చేయబడినవి మరియు వాటిపై ఒక సంవత్సరము గ్యారంటీ యివ్వబడుతుంది. మీ దగ్గరలోనున్న నేషనల్-ఎక్కో వ్యాపారిని వాటిని పెట్టమని నేడే వినండి!



మోడలు బి-717: 4 వాల్వులు, 3 బ్యాండుల డ్రై బ్యాటరీ సెట్. గోధుమ రంగులో దక్షిణి మహాగని క్యాబినెట్. రు. 250/-

అన్ని ధరలూ నెట్: స్థానిక పన్నులు అదనము



మోడలు బి-722: 5 వాల్వులు, 3 బ్యాండుల డ్రై బ్యాటరీ సెట్. గోధుమ రంగులో దక్షిణి మహాగని క్యాబినెట్. రు. 335/-

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి - అవి

మాన్‌సూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

ఒపేరా హౌస్, బొంబాయి 4 • [illegible] స్ట్రీట్, కలకత్తా 13 • [illegible] రోడ్, మద్రాసు 30/79 సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • [illegible] కాలనీ, [illegible], ఢిల్లీ [illegible] రోడ్, పాట్నా

GRA. 7714

నేడే హైద్రాబాద్‌కురాక

మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత రి వ్యౌ ష ధము

'నవరత్నకల్ప'

తనిపెట్టిన వారు

హైద్రాబాదు (తిరుగుప్రయాణంలో) నందు ప్రతి నెల 29 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

30 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy Julundur City (India)

గ్రామ వార్తలు

పంచవర్ష ప్రణాళికనుగూర్చి విద్యార్థుల నాటకపోటీలు

మహబూబునగరం, జనవరి 28

జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యమున జనవరి 24,25 తేదీల్లో పంచవర్షప్రణాళికనుగూర్చి విద్యార్థులనాటకపోటీలు జరిగినవి ఈనాటక పోటీల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ వి వెంకటరత్నం నాయుడు ప్రారంభించారు. ఈపోటీలలో మహబూబునగరం, గద్వాల, కొల్లాపురం, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, ఆత్మకూరు తాలూకాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ డిప్టీ డైరెక్టర్ శ్రీమతి శ్రీరాజ్య నిస్సా జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ రాజగోపాల్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. సోమసుందరం స్థానిక చేర్‌మన్ ఇబ్రాహింఅలి శ్రీ ఏగూరి చిన్నప్ప [ఎం.ఎల్.ఏ.] జడ్జీలుగా వ్యవహరించారు. 24 తేది సాయంకాలము ఈ కార్యక్రమము ప్రారంభింపబడినది. ఆరోజు బేసిక్ ట్రేనింగ్ స్కూల్ వారి "నవసమాజ్" బహుళార్థసాధక ఉన్నత పాఠశాల వారి "అందులోని అంతరార్థం" జాలికల ఉన్నత పాఠశాలవారి "ప్రణాళిక స్వరూపం", గద్వాల ఉన్నతపాఠశాలవారి "ప్లానుసాగింది" అను నాటకములు ప్రదర్శింపబడినవి. ఆయా నాటకాంతములమధ్య కొల్లాపురము విద్యార్థినులచే నాట్యముగావింపబడినది. 25 తేదీనాడు నాగర్ కర్నూల్ విద్యార్థులచే "గ్రామరాజ్యము"- అచ్చంపేట విద్యార్థులచే "బ్లాకు కావాలె"అను నాటకములు ప్రదర్శింపబడి, ఆత్మకూరు విద్యార్థులు బుర్రకథచెప్పారు. తర్వాత జిల్లా ప్లానింగ్ అధికారి పోటీ ఫలితాలను ప్రకటిస్తూ గద్వాలవారి "ప్లానుసాగింది" అను నాటకము ప్రథమస్థానముగా, నాగర్ కర్నూల్ విద్యార్థుల గ్రామరాజ్యము అను నాటకము ద్వితీయ స్థానముగా నిర్ణయింపబడినట్లు తెలిపిరి. ఈగెలుపొందిన పాఠశాలల విద్యార్థులకు బహుమతి ధనప్రదానంలో గద్వాలలో జరుగు సమావేశములో ఇవ్వబడునని తెలిసినది. (మా.వి)

టిబెట్‌లో జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం

కాలింపాంగ్, జనవరి 28

టిబెట్ దేశంలోకల్లా పెద్దదిగా ఉండగల ఒక జలవిద్యుత్ కేంద్రము లాసాపట్టణపైన నిర్మింపబడుతున్నది. ఈజలవిద్యుత్ కేంద్రం 7,500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలుగుతుంది. ఈ సంవత్సరం పూర్వార్ధ భాగంలో దీని నిర్మాణం పనిపూర్తవుతుంది. టిబెట్‌లో ఉంటున్న చైనా విముక్తి సైనికదళాల ఆఫీసర్లు, సైనికులు, స్థానిక ప్రజలు యీ విద్యుత్ కేంద్ర నిర్మాణంలో పాల్గొంటున్నారు. లాసా నదికి అడ్డంగా కట్టబడుతున్న 231 మీటర్ల పొడవు ఆనకట్ట అప్పుడే ఒకమీటర్ యెత్తులేచింది.

.....

యువజనగ్రంథాలయ ఎన్నికలు

ఇటుకలపహాడ్, జన 28

యువజన క్లబ్‌లో శ్రీ కె. యాదగిరి [యువజన క్లబ్ ప్రెసిడెంటు] ఆధ్వర్యమున గ్రంథాలయ ఎన్నికలు జరిగినవి. శ్రీ పాలవరపు శ్రీ రాములు అధ్యక్షుడుగాను శ్రీ కలెపల్లి లక్ష్మీ నర్సయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ పిల్లలమర్రి వారి 'అంబరీష' కృతి సమర్పణోత్సవం

గుంటూరు, జన 28

సంక్రాంతినాటి ఉదయం పట్టాభిపురంలో కుసుమ త్రివేది పార్కులోని భవనంలో "అంబరీష" కృతి సమర్పణోత్సవమునకు శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి అధ్వర్యం వహించారు. శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావు తమ కృతిని పౌరాణికోత్తమశ్రీ నేతి వేంకట నరసింహంకు అంకితమిచ్చారు. శ్రీ చివుకుల సీతారామశర్మ ప్రార్థన జరిపారు.

తరువాత శ్రీ పిళిపాటి సూర్యనారాయణ చందన తాంబూలాలిచ్చి, ముప్పురికీ పన్నీరుజల్లి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. తర్వాత పిల్లలమర్రి వారి సతీమణి శ్రీమతి సుశీల పూలు, పండ్లు పసుపు కుంకుమలతోపాటు కావ్యకన్యను వెండిపళ్ళెములో పెట్టికొని వేదికపైకి తీసుకొని వచ్చారు. అనంతరము శ్రీ పిల్లలమర్రి దంపతులు సరస్వతీ పూజచేశారు. శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి ఇలా ప్రసంగించారు:

"కావ్యేషు నాటకం రమ్యమ్ అన్నారు. ప్రభుసమ్మితంవేదం. మిత్రసమ్మితం పురాణం—కాంతాసమ్మితం కావ్యం— మా పిల్లలమర్రి నిజంగా పిల్లలమర్రే ఇప్పటికి 15 మంది పిల్లలున్నారు. అందులో మగపిల్లలకన్న ఆడపిల్లలే ఎక్కువ కావ్యకన్యలు. వారిలో చివరిపిల్ల యీ అంబరీష. ఈ చివరిపిల్ల వివాహం జరుగుతోంది. మా పిల్లలమర్రి కలం అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ సమర్థంగానడిచింది. వారుచేసేదిఒకటి చెప్పేదిఒకటీకాదు— నిండుమనసు - వారిది హృదయంలో నించి చిల్కుకొని వచ్చేవాక్కు- సరస సామంజస్యం వీరిసొమ్ము- శ్రీ పిల్లలమర్రిలో కారయిత్రీ భావయిత్రీ ప్రతిభలు రెండూఉన్నాయి- ఈయమునాగంగా సమ్మేళనం యీ పవిత్ర త్రియాగ శ్రీ పిల్లలమర్రి కవిసహృదయులిద్దరూ శ్రీ పిల్లలమర్రిలో కన్పిస్తారు-"

తర్వాత శ్రీ పిళిపాటి సూర్యనారాయణ "భాను" శ్రీ "అమరేంద్ర" వారి పంపిన ప్రసంగ వ్యాసాన్ని చదివారు-

అటు పిమ్మట "భాను" శ్రీ పిల్లలమర్రి వారి సాహిత్య కృషిని ఉగ్గడించారు—

తర్వాత శ్రీ మాధవపెద్ది వేదగిరిరావు కృతిపతి నేతి వెంకటనరసింహంగారి సంస్కార పాండిత్యములగూర్చి ముచ్చటించినారు.

కృతిపతి శ్రీ పిల్లలమర్రి హారనంతరం కృతిపతికి తిలకముదిద్దిచందన తాంబూలములను, పన్నీరును పండ్లను తాంబూలము వస్త్రములనిచ్చి వీరపూజ గావించిరి. కావ్యకన్యను సమర్పించారు.

సభాసదుల ఆశీర్వచనం తర్వాత పండ్లు తాంబూలం అంబరీషప్రతి సభకు వచ్చిన వారందరికీ కవిగారి పజాన ఇవ్వడం జరిగింది.

అటు తర్వాత శ్రీ కిడాంబి చక్రపాణి దూర్వాసుడుగా- శ్రీ పిల్లలమర్రి అంబరీషుడుగా- శ్రీ చక్రపాణి నిర్వహణమున కావ్యపఠన కార్యక్రమం జరిగింది- ఇందులో శ్రీ మాధవపెద్ది రామస్వామి, శ్రీ కేశవభట్ల, శ్రీ చివుకుల, శ్రీ భాను, శ్రీమతిమూర్తి పాల్గొన్నారు.

శ్రీ నల్లాన్ చక్రవర్తుల వేంకట నారాయణాచార్యులవారు మంగళ కృతిపాడగాసభసమాప్తమయింది-

లలిత కళా గోష్ఠి

పట్టాభిపురములోనే వాటిసాయంత్రం శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి అధ్యక్షతన లలిత కళా గోష్ఠి జరిగింది. శ్రీ మందలపర్తి ఉపేంద్రశర్మ ప్రారంభోపన్యాసం చేశారు. అందులో వారు లలితకళావికాసం ఎక్కువగా జరగడం దేశాభ్యుదయ కర హేతువు కాగలదన్నారు— ప్రభుత్వం లలిత కళలకు ఏమీ చేయడం లేదని తప్పు పట్టడము సబబుకాదన్నారు. ఇలాటి సారస్వత సమితులు అవని నిర్వహించడం అవసరమని చెపుతూ కళావికాసానికి జ్యోత్స్నాసమితి సూత్రధారులు శ్రీ పిల్లలమర్రి వారు చేస్తూన్న కృషిని ప్రకంసించారు. భిన్నదేశాల మధ్య ఒక ముఖ్యాన్ని సాధించేది కవిత అని చెప్పి ఆంధ్రసాహిత్యం ఇతర భాషలోకి అనువాదం పొందవలసిన యోగ్యత కలదని తెలిపారు. పారిశ్రామికకళలకన్నా పారమార్థికకళలు మోక్షోపయోగి కళలు ఉపాసింప దగ్గవని ఉద్ఘాటించారు. కవిసమ్మాట్ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి ప్రత్యేకంగా వచ్చి స్వీయ కవితను వినిపించారు. శ్రీ నల్లాన్ చక్రవర్తుల వెంకట నారాయణాచార్యులు సంగీత కళను గూర్చి శ్రీ భారా రామనాథశాస్త్రిగారు నాట్యకళనుగూర్చి ప్రసంగించారు. శ్రీ గురజాడ చిరంజీవి తన గేయాన్ని చదివారు. శ్రీ కిళాంబి చక్రపాణి సమితి ఉత్సవాల సమీక్షచేశారు.

ప్రధాన కార్యదర్శి వందన సమర్పణంతో వార్షికోత్సవాలు ముగిసినవి.

[జ్యోత్స్నాసమితి 18 వ వార్షికోత్సవాల తొలి వివరాలు యీవరకే ప్రకటించాం - సం.)

.....

ద్వితీయ ప్రణాళికకు స్వచ్ఛంద విరాళాలు

న్యూఢిల్లీ, జనవరి 28

ప్రణాళికా ప్రాజెక్టులలో ప్రత్యేకమైన వాటి నిర్వహణకు దేశ ప్రజలందరూ నగదు రూపంలోనూ, శ్రమదానం రూపంలోను యిస్తున్న విరాళాలతోడు ప్రణాళిక రచనా సంఘానికి నగదు రూపంలో స్వచ్ఛంద విరాళాలు వస్తున్నాయి.

1958 మార్చి ఒకటవ తేదీనుంచి డిసెంబరు 31 వ తేదీ వరకూ వైవిధముగా వచ్చిన విరాళాల మొత్తము 2 265.87 రూపాయలు. ఈమొత్తం నుంచి ద్వితీయ ప్రణాళికా కాలానికి కేటాయిస్తూ ప్రధాన మంత్రి జాతీయ సహాయనిధికి వచ్చినది 1,998.30 రూపాయలు.

విరాళాలు పంపిన వారిలో అధిక సంఖ్యాకులు తమ పేర్లను వెల్లడించలేదు.

—...

బస్సు ప్రమాదంలో ఒకరిమృతి, ఆరుగురికి గాయాలు

కర్నూలు, జన 28

గత 23వ తేదీన మధ్యాహ్నం కర్నూలుకు దాదాపు 16 మైళ్ళ దూరంలో ఓర్వకల్లు గ్రామసమీపంలో బస్సు బోల్తాపడి, ఒక స్త్రీ మరణించింది. దాదాపు 6 మంది ప్రయాణీకులకు తీవ్రగాయాలు తగిలాయి. పోలీసు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు.

నేటిధరావరులు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్. ఉస్మాన్‌గంజ్ హైద్రాబాదు ఫోన్ 4412.

హైద్రాబాదు, జనవరి 28

120 శేర్లు. వల్లా ఒక్కంటికి

కొడ్డుబియ్యం	53-8-0 53-0-0
వెంబర్లు కొ॥	54-10-0 56-0-0
సాంబర్లు పా॥	66-0-0 68-0-0
కొత్తసాంబార్లు	58-0-0 58-8-0
మూకలు	45-0-0 80-0-0
వరంగల్ సాం॥ పా॥	68-0-0 72-0-0
కందులుపెద్దవి కొ॥	70-8-0 71-8-0
కందులుచిన్నవి కొ॥	67-0-0 69-0-0
మినుములు	60-0-0 62-0-0
సెనగలు కొ॥	71-0-0 72-0-0
బెల్లం	43-0-0 51-0-0
పెసర్లు కొ॥	60-0-0 64-0-0
తెల్లజొన్నలు	41-0-0 43-8-0
పచ్చజొన్నలు	35-0-0 36-0-0
మిరపకాయలు	116-0-0 190-0-0
పసుపు	57-0-0 59-0-0
పుల్లిగడ్డ కొ॥	14-0-0 21-0-0
చింతపండు కొ॥	70-0-0 75-0-0
నల్ల పులువలు	36-8-0 37-0-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
నద్దలు	42-0-0 44-0-0
పెద్ద కందిపప్పు	94-0-0 95-0-0
చిన్న కందిపప్పు	86-0-0 90-0-0
సెనగపప్పు	87-0-0 88-0-0
పెసరపప్పు	88-0-0 90-0-0
మినుపపప్పు	80-0-0 81-0-0
లంకపిండి	78-0-0 75-0-0
ఆముదాలు	62-8-0
యెర్రనువ్వులు	94-0-0
యెర్రబొబ్బర్లు	50-0-0 53-8-0

12 శేర్ల

ఆల్లం	5-0-0 5-8-0
యెల్లిగడ్డ	14-0-0 15-0-0
పల్కునూనె	16-4-0
అలుగడ్డలు	3-12-0 4-0-0

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైద్రాబాదు, జనవరి 28

బంగారం	117-0-0
ఆర్నోక్ ఫీపులు	117-8-0
సవరను	78-8-0
వెండి 100తు.	195-0-0
చిల్లర తు 1 కి	1-15-6

లేఖావళి

రిఫాయమ్ హైస్కూలు వ్యవహారం

అయ్యా!

హరిజనులివద్ద ఉన్న రిఫాయమ్ హైస్కూలు (ప్రైవేటు) విద్యార్థులు 24-1-59 నుండి సమ్మెలు జరుపుతున్నారు. ఉపాధ్యాయుల ఎడ నిరసనతోను పాఠశాల కార్యదర్శిపై అసంతృప్తితోను సమ్మె కొనసాగిస్తున్నారు. పాఠశాల రెండురుగా గంటలతరబడి నిలబడి కార్యదర్శి డాక్టర్ మల్లయ్య, ఉపాధ్యాయుడు, డి.రామయ్య ఇత్యాదులు వెళ్ళిపోవాలంటూ మిన్నుముట్టేనినాదాలు గావిస్తున్నారు. మెయిన్ రోడ్లపై పెద్దపెద్ద అక్షరాలతో వాళ్ళ పేర్లు అసభ్యకరంగా సూచిస్తూ వ్రాశారు. 28-1-59 నాడు శవఆకృతిగా ఒక ప్రతిమను తయారుచేసి విద్యార్థిబృందం దానిని రోడ్లవెంట మోసుకెళ్తూ త్రిప్పుతున్నారు.

ముఖ్యంగా ఉపాధ్యాయుల మధ్యనే స్పర్థలు, కక్షలు, కోపతాపాలు ఉన్నాయిఅని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. సుమారు ముప్పది రోజులనుంచి అసలు పాఠాలు సక్రమంగా జరుగుటలేదు. పరీక్షలు ఆసన్నమౌతున్న ఈతరుణంలో విద్యార్థులకు ఎనలేని నష్టం కలుగుతుంది.

మ్యాగజిన్లు ప్రచురిస్తామని ఆశచూపి అనేక రూపాయలు విద్యార్థుల నుంచి ప్రోగుచేశారు. కాని ఇంతవరకు ఎన్నడూ మ్యాగజిన్లు ప్రచురించలేదు. కాన ఆడబ్బును వాపసుచేయవలసిందని కోరుతున్నారు విద్యార్థులు.

కావున పాఠశాల కమిటీవారు ఇంతవరకు ఎట్టిచర్య గైకొనకపోవటం విచారణీయం. పాఠశాలలో ప్రశాంతత నెలకొల్పుటకు సత్వరమే సభ్యులు చర్యతీసుకొని, హెచ్.ఎస్.సి.కి వెళ్లే విద్యార్థులకు నష్టంవాటిల్లకుండా చూడవలసిందని విజ్ఞప్తి.

ఇట్లు
"ఒక విలేఖరి."

నేడే పటాన్‌చేరులో స్టడీ సర్కిల్ ప్రారంభం

హైద్రాబాద్, జనవరి 28

వివిధ రాష్ట్రాలనుండి ఎంపిక చేయబడిన పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులతో యిక్కడికి 18మైళ్ల దూరాన గల పట్టంచేరు బ్లాకు కేంద్రంలో 29వ తేదీనుండి ఫిబ్రవరి 4 వ రకూ స్టడీ సర్కిల్ నిర్వహించబడుతుంది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రేపుఉదయం యీ స్టడీ సర్కిల్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ కేంద్రలో పాల్గొనేందుకు కేంద్ర కమ్యూనిటీఅభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే కూడా ఇక్కడికి వచ్చారు.

పార్లమెంటు సభ్యులు 24 గురు, రాష్ట్రశాసనసభ్యులు 14 గురు యీ శిబిరంలో పాల్గొంటారు. వీరు పటకుటీరాలలో నివసిస్తూ శ్రమదానం చేస్తూ గ్రామ సమస్యల్ని చర్చిస్తారు

గత వారం రోజులనుండి పటాంచెరువులో స్టడీ సర్కిల్ సమావేశాలకు పూర్తి సన్నాహాలు జరుగుతున్నవి. టవున్ ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ గులామ్ మొహియుద్దీన్ సమావేశ స్థలం ఏర్పాట్లు ప్లాను తయారు చేశారు- మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. కె- సేట్. డి ప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ కె- బిలాల్ జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ పేమ్‌రాజ్ మధూర్ అధ్వర్యాన కేంద్రమంత్రులు పార్లమెంటు సభ్యులకు వసతి సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు జరిగాయి.

ఈస్టడీ సర్కిల్‌లో పాల్గొనేవారు ఐదు జట్లుగా చీలి 29, 31, ఫిబ్రవరి 2 తేదీల్లో బ్లాకు గ్రామాలను సందర్శిస్తారు.

ఈశిబిరం ఏర్పాటైన మెదక్ జిల్లా సరిగా తెలంగాణ ప్రాంతానికి కొడ్డుగా ఉంది. ఉత్తరాన హైద్రాబాద్ జిల్లా, తూర్పున వరంగల్ జిల్లా, దక్షిణాన మహబూబ్‌నగర్, పశ్చిమాన బిదర్ జిల్లాలున్నాయి, వైశాల్యం 3854 చదరపు మైళ్ళు. 1272 గ్రామాలున్నాయి.

...—

వైయం.ఎ ఎ. ఎన్నికలు

హైద్రాబాదు, జనవరి 27

నవయువక సంఘము అలియాబాదువారు జనవరి 25న జరిపిన ఎన్నికలలో ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు:

అధ్యక్షుడు: సజ్జన్‌లాల్, ఉపాధ్యక్షుడు : బి. రామకృష్ణారావు, కార్యదర్శి: బి.యన్. రావు, సహాయకార్యదర్శి : బి. కృష్ణారెడ్డి, కోశాధిపతి : యస్. శివరాజరెడ్డి.

.....

హయిద్రాబాద్‌లోని ఆంధ్రరాష్ట్ర వైనికుల, నావికుల, వైమానికుల బోర్డు కార్యాలయం పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో

పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయానికి ఎదురుగా వున్న బహాదూర్ మంజిల్‌లోనికి 16వ తేదీ నుండి మార్చబడింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను

నెం. 208-C3/59 ప్రకటన తేది: 24-1-1959

పాల్టు జి-ఓ.ఎం.ఎస్. నెం. 1436 తేది 17-7-1958 లో సిఫారసుచేసిన ప్రకారము పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వము యొక్క 1954 హైద్రాబాద్ ప్రాంతీయ భాషల పరీక్షా నిబంధనలు (మెడికల్ మరియు హెల్త్ క్రింద ఇండియన్ మెడిసిన్, డిపార్టుమెంటుతోసహా మెడికల్ మరియు హెల్త్‌శాఖల లోని పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వోద్యోగుల కొరకు 1959 ఏప్రిల్ చివర వారములో పరీక్ష జరుపబడునని ఇందు మూలమున తెలుపనయినది. పరీక్ష యొక్క సరైన తేది, ప్రదేశము తరువాత ప్రకటింపబడును.

నిర్ణీత ఫారములో దరఖాస్తులు సరైనమార్గముద్వారా సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, జాంబాగ్, హైద్రాబాదు-దక్కన్ వారికి 10-3-1959 తేదీకి లోపుగా అందజేయవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారములను వ్రాత దరఖాస్తు పంపుచూ దానివెంట స్వంత అడ్రసుగల 0-15 న. పైసల కవరు జతపరచి పంపేడల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యాలయము, మహాభూపాల్ మంజిల్ జాంబాగ్, హైద్రాబాదునుండి పొందవచ్చును. అసందర్భముగాను, అసంపూర్తిగాను, నిర్ణీత తేదీ తరువాత పంపిన దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును.

1. నిబంధన 5 యొక్క క్లాజు (ఎ) ననుసరించి పరీక్షఉండును.

పరీక్ష యొక్క స్టాండర్డు 5 వ తరగతిని పోలియుండును. మరియు అభ్యర్థులు భాషలో మాట్లాడుట వ్రాయుటలో అర్థము చేసుకొని చెప్పగలిగేశక్తి కలిగియుండవలెను. ఈపరీక్షలో దిగువ పేర్కొనబడిన ప్రకారము ఉండును:-

		మార్కులు
[ఎ]	తెలుగు, ఉరుదు, మరాఠి, లేక కన్నడ భాషలనుండి ఇంగ్లీషులోనికి, ఇంగ్లీషునుండి పై భాషలలోనికి కూర్చబడిన ప్యాసేజీలు తర్జుమా చేయవలెను. ఒక సెట్ ప్యాసేజి ప్రాంతీయ భాషలోని వార్తాపత్రికనుండి ఇవ్వబడును.	100
[బి]	తెలుగు, ఉరుదూ, మరాఠి లేక కన్నడలలో కొద్ది పాటి కాంపోజిషన్	100
[సి]	వ్రాత ప్రతి చదువుట	50
[డి]	సంభాషణ	50
	మొత్తము	300

నోట్:- గ్రామరుపై ప్రశ్నలుండవు. ప్రాంతీయ భాషలలో మాతృభాష కలిగియున్న ఉద్యోగులు అదనముగా తమ మాతృభాష కాకుండా యితర ప్రాంతీయ వ్యావహారిక భాషలో జరుగు పరీక్షకు కూడా హాజరుకావలెను.

2. నిబంధన 5 యొక్క క్లాజు (బి) ప్రకారం వ్యావహారిక పరీక్ష

ఇండియన్ మెడిసిన్ శాఖలతోసహా మెడికల్ మరియు హెల్త్‌శాఖలో గల వుద్యోగులు, ప్రాంతీయ భాషలలో ఏ ఒక్కటి మాతృభాషగా కలిగియుండనట్టివారు ప్రాంతీయ భాషలలోని ఏ ఒక్క వ్యావహారిక భాషా పరీక్షకు మాత్రమే హాజరుకావలెను. ఈ వ్యావహారిక పరీక్ష వుద్యోగులు చేయవలసిన మామూలు విధులకు సంబంధించిన విషయములగూర్చియే ప్రశ్నలు వుండును. దిగువ ప్రకారము పరీక్ష వుండును.

	గరిష్ఠ మార్కులు.
1. ఇంగ్లీషు లేక హిందీలో ప్రశ్నలువుండి, ప్రాంతీయ భాషలో సమాధానము వ్రాయుట.	100
2. ప్రాంతీయ భాషలో ప్రశ్నలువుండి, ప్రాంతీయభాషలోనే సమాధానము వ్రాయుట.	100
మొత్తం:	200

నోటు :—

(1) ప్రాంతీయ భాషలలో మాతృభాష కలిగియున్నట్టి అభ్యర్థులు విడిగా రెండు దరఖాస్తు ఫారములు ఒకటి: తమ మాతృభాషలో వ్రాయుట మరియు చదువుటకు. రెండవది: వ్యావహారిక పరీక్షకుగాను పంపవలెను. ఆ విధముగా పంపనియెడల అట్టివారి దరఖాస్తు ఫారములు కమిషనుచే ప్రకటింపబడవు.

(2) వ్రాత పరీక్ష మరియు వ్యావహారిక పరీక్షలకు హాజరగు అభ్యర్థులు గరిష్ఠ మార్కుల మొత్తమునకు 45 శాతము కక్కువకాని మొత్తముతో ప్రతి పేపరులోను 40 శాతము మార్కులు పొందవలెను.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కార్యాలయం, హైద్రాబాద్ -ద. తేది: 24-1-1959. } పి. కృష్ణయ్యనాయుడు, సెక్రెటరీ.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన

నెం. 208-C8/59. తేది. 24 1-1959

పూర్వపు హైద్రాబాదు ప్రాంతీయభాషల పరీక్షా నిబంధనలప్రకారము పూర్వపు హైద్రాబాద్ స్థానికప్రభుత్వపు ఉద్యోగులతోసహా పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వోద్యోగులకు 1959 ఏప్రిల్ చివరివారములో పరీక్ష జరుపబడునని యిందుమూలమున తెలియజేయనైనది. పరీక్ష యొక్క సరైన తేది, ప్రదేశము తరువాత ప్రకటించబడును. నిర్ణీత ఫారములో దరఖాస్తులు సరైన మార్గముద్వారా సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్, హైద్రాబాద్ దక్కన్ వారికి 9-3-1959 లోపు అందజేయవలెను, నిర్ణీత దరఖాస్తు ఫారములు పొందుటకు వ్రాత దరఖాస్తు పంపుచూ దానివెంట స్వంత అడ్రసుగల 15 న. పైసల కవరును జతపరచి పంపేయెడల, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయము, జాంబాగ్, హైద్రాబాద్ వారి నుండి పొందవచ్చును. అసందర్భముగాను, అసంపూర్తిగాను, నిర్ణీత తేదీ తరువాత పంపు దరఖాస్తులు పూర్తిగా నిరాకరింపబడును.

ఈ సామాన్యపరీక్ష యొక్క స్టాండర్డు 5 వ తరగతికి పోలియుండి అభ్యర్థులు భాషలో వ్రాయుట, చదువుటలో అర్థము చేసుకోగలిగి, చెప్పగలిగిన శక్తి యుండవలెను.

పరీక్ష క్రింది ప్రకారము కలిగియుండును:

		మార్కులు.
(ఎ)	తెలుగు, ఉర్దు, మరాఠీ లేక కన్నడ భాషలనుండి ఇంగ్లీషులోకి, ఇంగ్లీషునుండి పై భాషలలోకి మార్చబడిన ప్యాసేజీల తర్జుమాచేయుట, ఒక సెట్ ప్యాసేజి ప్రాంతీయ భాషలోని వార్తా పత్రికనుండి యివ్వబడును.	100
(బి)	తెలుగు, ఉర్దూ, మరాఠి లేక కన్నడలలో కొద్ది పాటి కాంపోజిషన్.	100
(సి)	వ్రాత ప్రతి చదువుట.	50
(డి)	సంభాషణ	50
	మొత్తం:	300

నోటు:- గ్రామరులో ప్రశ్నలు వుండవు.

నోటు:- (2) క్రిమప్రకారము పరీక్ష ప్యాస్కటకు అభ్యర్థులు మొత్తముమీద, కనీసము 45 శాతము మార్కులు పొందవలెను. (300 మార్కులకుగాను 135 రావలెను)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కార్యాలయము, హైద్రాబాద్-ద. తేది: 24-1-1959. } పి. కృష్ణయ్యనాయుడు, సెక్రెటరీ.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.



రేపు సా॥ 6-15 గం॥ నుండి మహత్తరమైన విడుదల,

భారత మహిళాలోకమునకు వెలుగునిచ్చు మహోజ్వల పౌరాణిక చిత్రము

తా: కృష్ణకుమారి, అమర్‌నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం.

దర్శకత్వం: చంద్రమోహన్

సంగీతం: ఘంటసాల

రాజేశ్వర్
సికింద్రాబాద్.
కమల్
హైద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15 మరియు 9-30 గం॥

త్వరలో లక్ష్మి - వరంగల్.

మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

(Trupix)